Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ···· Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 313 పేజీలు 8 వెల : 5 బుధవారం 13 మే 2026







## ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ఏపీ ప్రభుత్వం...

# కీలక నిర్ణయం..!!

**ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్** **బోర్డుకు కొత్త సభ్యుల నియామకం..**

- ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పించేలా కలెక్టర్లను ప్రభుత్వం నామినేట్ చేసింది
- సంక్షేమ కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతాయి...
- నియమిత సభ్యుల పదవీకాలం రెండేళ్ల పాటు ఉంటుంది...
- తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ నియామకాలు అమల్లో ఉంటాయి..
- ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుపై రాయపాటి శైలజ హర్షం..
- ట్రాన్స్‌జెండర్ల హక్కులు, సంక్షేమంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది



ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డుకు కొత్త సభ్యులను నియమిస్తూ చంద్రబాబు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

అమల్లో ఉంటాయని ఏపీ సర్కార్ స్పష్టం చేసింది.

**జీఓ ఎంఎస్ నంబర్ 14 విడుదల...**

మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జీఓ ఎంఎస్ నంబర్ 14 విడుదల చేసింది. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది.

**ట్రాన్స్‌జెండర్ సంక్షేమానికి ప్రాధాన్యం...**

రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక భద్రత వంటి అంశాల్లో మరింత సహకారం అందించేందుకు చర్యలు చేపడుతోంది. ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం-2019 అమల్లో భాగంగా సంక్షేమ బోర్డు కీలక పాత్ర పోషించనుంది. సమాజంలో ట్రాన్స్‌జెండర్లకు సమాన హక్కులు, గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.


ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డు

..2వ పేజీలో

# టీవీకే ఎమ్మెల్యేకు మద్రాస్ హైకోర్టు షాక్

## ఒక్కోటుతో గెల్చిన సేతుపతిని ఓటింగ్‌కు దూరం

## విశ్వాస పరీక్షలో ఓటేయవద్దని హైకోర్టు ఆదేశం



చెన్నై: తమిళనాడు నూతన ముఖ్యమంత్రి విజయ్ శాసనసభలో తన బలాన్ని నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్న వేళ ఒక టీవీకే ఎమ్మెల్యేకు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. ఈ ఎన్నికల్లో ఒక్క ఓటు తేడాతో నెగ్గిన ఆ ఎమ్మెల్యే.. సభలో సీఎం విజయ్ బలపరీక్షలో పాల్గొనవద్దని ఆదేశించింది. ఈ మేరకు న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దాంతో విజయ్ బలపరీక్షలో టీవీకే కూటమి బలం 119 సీట్లకు పడిపోయినట్లయ్యింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో శివగంగై జిల్లా తిరుప్పత్తూర్ నియోజకవర్గం నుంచి టీవీకే నేత శ్రీనివాస సేతుపతి విజయం సాధించారు. ఇక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెరియకరుప్పన్‌పై కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో సేతుపతి గెలుపొందారు. డీఎంకే నేత పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పోలవగా.. శ్రీనివాస సేతుపతి 83,375 ఓట్లతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. అయితే ఈ ఫలితాలపై డీఎంకే నేత పెరియ కరుప్పన్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో పొరపాటు జరిగిందని తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రక్రియలోనూ అవకతవకలు చోటుచేసుకున్నాయని, కాబట్టి తిరుప్పత్తూర్‌లో రీకౌంటింగ్ జరపాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అప్పటివరకు శ్రీనివాస సేతుపతి ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పెరియకరుప్పన్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. విజయ్ విశ్వాసపరీక్ష ఓటింగ్‌లో శ్రీనివాస సేతుపతి పాల్గొనవద్దని ఆర్డర్ వేసింది. మద్రాసు హైకోర్టు ఆదేశాలతో బలపరీక్షలో విజయ్‌కు ఒక ఓటు తగ్గినట్ల య్యింది. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో విజయ్‌కి కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ కలుపుకుని ప్రస్తుతం 120 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. అందులో ఇప్పుడు ఒక ఎమ్మెల్యే బలపరీక్షలో పాల్గొనే అవకాశం లేకపోవడంతో విజయ్ బలం 119కి తగ్గిపోయింది. అయితే విజయ్ బలపరీక్షలో నెగ్గేందుకు మాత్రం ఎలాంటి అవాంతరం లేదు. విజయ్ బలపరీక్షలో నెగ్గడానికి 118 మంది ఎమ్మెల్యేల మద్దతు సరిపోతుంది. శ్రీనివాస సేతుపతికి బలపరీక్షలో ఓటువేసే అవకాశం లేకపోయియినా.. 119 ఓట్లతో విజయ్ బలపరీక్షలో నెగ్గనున్నారు.




# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

**రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం**

**స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ**

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**

హైదరాబాద్: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని చెప్పారు. మంగళవారం గృహనిర్మాణశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలను ఈనెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారు చేస్తామని పొంగులేటి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్దిదారులకు

మిగతా 2లో

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మిక తనిఖీ

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మరియు రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం ఆయన నాగారం, జాజిరెడ్డి గూడెం, తిరుమలగిరి మండలాల్లోని తిమ్మాపురం, ఇటూరు, తొండ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం నాగారం మరియు తిరుమలగిరి పరిధిలోని వాసవి రైస్ ఇండస్ట్రీ, ఏఎస్ఆర్ రైస్ ఇండస్ట్రీ , సోమేశ్వర రైస్ ఇండస్ట్రీ మిల్లులను సందర్శించి, ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్ లోడింగ్ చేయాలని, మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీకాంత్ ఎంపీడీవో ఝాన్సీ తిరుమలగిరి తాసిల్దార్ కంట్లమయ్య రైస్ మిల్లర్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

హైదరాబాద్: స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని, శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు.

మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు

తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జెన్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు. ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మరోసారి తప్పుచేసే ఆలోచన రాకుండా ఖైదీల్లో పరివర్తన తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభించారు. ఇప్పటికే గోవా, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో జైలు మ్యూజియాలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు కూడా ఈ జాబితాలో చేరింది. జైల్ మ్యూజియంలో జైలు చరిత్ర, ఉపయోగించిన పాత వస్తువులు, ఖైదీల జీవితం, శిక్షల విధానాలు వంటి అంశాలను ప్రదర్శించనున్నారు. ఇది విద్యార్థులు, పర్యాటకులు, సాధారణ ప్రజలకు జైలు వ్యవస్థ గురించి అవగాహన కల్పించడానికి ఉపయోగపడనుంది. 'ఫీల్ ది జైల్' బ్యారక్ ద్వారా సాధారణ ప్రజలు ఒకరోజు జైలు జీవితాన్ని అనుభవించేలా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించి రిజర్వేషన్ చేసుకున్నవారు జైలు రూల్స్ ప్రకారం ఒక రోజు బ్యారక్‌లో ఉండి, జైలు ఆహారం, రొటీన్ కార్యకలాపాలు, శిక్షల వాతావరణాన్ని అనుభవించవచ్చు. ఇది జైలు జీవితం ఎంత కష్టమో అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని అధికారులు తెలిపారు.

## హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరథ్

**14న విచారించనున్న వెకేషన్ బెంచ్**

హైదరాబాద్: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ హైకోర్టును ఆశ్రయించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో మధ్యంతర బెయిల్ కోరుతూ బండి భగీరథ్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టుకు వేసవి సెలవులు కావడంతో వెకేషన్ బెంచ్‌లో పిటిషన్ వేశారు. పిటిషన్‌పై ఈనెల 14న హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ జరిపే అవకాశం ఉంది.అయితే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బండి భగీరథ్ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసు సున్నితమైనది కావడంతో మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. ఇప్పటికే బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడం జరిగింది. సిట్ ఏర్పాటు నేపథ్యంలో మరోసారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసే అవకాశం ఉంది. మరోవైపు బండి భగీరథ్ కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అన్ని ఆధారాలను సేకరిస్తున్నామని, నేరం రుజువైతే నిందితుడిని కచ్చితంగా అరెస్ట్ చేస్తామని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ స్పష్టం చేశారు.




# నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

న్యూఢిల్లీ: జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ–2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

### నీట్ పేపర్ లీక్ కేసు

### 13మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

జైపూర్: రాజస్థాన్‌లోని సికార్‌లో నీట్ పేపర్ లీక్ కేసు వ్యవహారంలో 13 మందిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వీరిని పోలీసులు విచారిస్తున్నారు. 'గెస్ పేపర్' పేరుతో మార్కెట్‌లోకి ఈ నీట్ ప్రశ్నాపత్రం వచ్చింది. ప్రభుత్వం నిర్వహించిన ప్రశ్నాపత్రంతో ఈ 'గెస్ పేపర్' 100 శాతం సరి పోలినట్లు అధికారులు గుర్తించారు. అలాగే మే 3వ తేదీన ఈ నీట్ పరీక్ష నిర్వహించగా.. అంతకు ముందే ఈ పరీక్ష పేపర్ లీక్ అయినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ప్రశ్నాపత్రం రూ. 20 వేల నుంచి రూ. 2 లక్షల వరకు విక్రయించినట్లు గుర్తించారు. కేరళలోని ఒక ఎంబీబీఎస్ విద్యార్థి వద్ద ఈ పేపర్ లీక్ అయినట్లు పోలీసులు కనుగొన్నారు. మే 1వ తేదీన సికార్‌లోని స్నేహితుడితో ఎంబీబీఎస్ విద్యార్థి ఈ

ప్రశ్నాపత్రం పంచుకున్నట్లు తెలుస్తుంది. ఆ తర్వాత కోచింగ్ సెంటర్లు, అభ్యర్థులకు ఈ పేపర్ లీక్ అయినట్లు సమాచారం.నైల్ పరీక్షల్లో అసలు ప్రశ్నాపత్రంలోని 140 ప్రశ్నలు సరి పోలాయి. ఈ 140 ప్రశ్నలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరలయ్యాయి. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరీక్ష నిర్వహించే తేదీలు త్వరలో

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. హైదరాబాద్‌లో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ సూచన మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహ్మద్ అజారుద్దీన్, శాసన మండలిలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదన్నారు. అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి ప్రభుత్వం నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో 2 బిహెచ్ కె ఇండ్లను నిర్మించి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వారికి కేటాయించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇండ్లు తీసుకున్న లబ్దిదారులు అక్కడ నివసించడానికి సంసిద్ధతం వ్యక్తం చేయడం లేదని క్షేత్ర స్థాయి పరిశీలనల్లో స్పష్టమైందన్నారు. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ స్థలాలు, మురికివాడలు, భూదాన్, గతంలో వివిధ పథకాల కింద నిర్మించిన ఇళ్లు శిధిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని అధికారులను ఆదేశించారు. 2 బిహెచ్ కె ఇండ్లకు లబ్దిదారులను కేటాయించడానికి యుద్ధప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తి అయిన వాటికి, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న వాటికి ఈ నెలాఖరు కల్లా లబ్దిదారులను గుర్తించాలని, అది కూడా ఆ కాలనీలకు అయిదు నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న వారినే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలన్నీ పూర్తైన ఇండ్లలో లబ్దిదారులు ఉండేలా చూసేలా నిరంతరం పర్యవేక్షించా లన్నారు. ఈ కాలనీల్లో మంచినీరు, డ్రైనేజి, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇండ్ల స్థలాలు ఉండి అర్హులైన లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, పనితీరు మెరుగుపడాలని అన్నారు. పిడిలు తమ పరిధిలో గతంలో నిర్మించిన జెన్ఎన్ యుఆర్ఎం, రాజీవ్ గృహకల్ప, వాంబే హౌసింగ్ కాలనీలన్నిటిని సందర్శించాలని స్పష్టంగా నిర్దేశిరచారు. అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో యుఎల్ సి భూములు కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా కొంత భాగాన్ని రిజిస్ట్రేషన్ చేశారని , స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకుని రాగా వెంటనే సంబంధిత సబ్ రిజిస్ట్రార్?పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాశ్వత భవనాలు లేని ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలను

నిర్మించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రెవెన్యూ, ఫారెస్టు సరిహద్దు

## బండి కుమారుడిని తప్పించే యత్నం

నిజామాబాద్:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడని అనడం హాస్యాస్పదమని అన్నారు. సిట్ విచారణ పేరిట నిందితుడిని సీఎం రేవంత్ రెడ్డి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఒక మైనర్ బాలికకు డ్రగ్స్ ఇచ్చి, మద్యం తాగించి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు వస్తున్నా.. పోలీసులు మూడు నెలలుగా ఫిర్యాదు తీసుకోకుండా తాత్సారం చేయడం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మీడియాలో వార్తలు వచ్చిన వెంటనే గత్యంతరం లేక పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. పోక్సో కేసులో బాధితురాలికి రక్షణ కల్పించాల్సింది పోయి.. ఆమెపైనే హనీట్రాప్ కేసు పెట్టడం దారుణమని మండిపడ్డారు. మైనర్ బాలిక హనీట్రాప్ చేస్తుందా అని ప్రశ్నించారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒక్కటేనని అర్థమవుతుందని అన్నారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒకటేనని అర్థమవుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌ది ఫెవికాల్ బంధమని విమర్శించారు. వీళ్లిద్దరూ కలిసి వ్యాపారాలు చేస్తున్నారని, కుంభకోణాలకు

పాల్పడుతున్నారని ఆరోపించారు. అందుకే కేంద్రమంత్రి కొడుకుపై ఇంత పెద్ద నేరం మోపబడినా ప్రభుత్వం మిన్నకుండిపోయిందని అన్నారు. ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా దీనిపై స్పందించకపోవడం వెనుక మర్మమేంటని ప్రశ్నించారు. పొద్దున లేస్తే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మీద విషం చిమ్మే బండి సంజయ్.. తన కొడుకు చేసిన నేరంపై ఏం సమాధానం చెబుతారని వేముల నిలదీశారు. తన కొడుకుపై వచ్చిన పోక్సో కేసుపై నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని.. ఈ కేసులో రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని.. బాధితురాలికి, ఆమె కుటుంబానికి తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు.రాష్ట్ర పోలీసులు ఇప్పటికైనా ఒత్తిళ్లకు లొంగకుండా చట్టాన్ని గౌరవించాలని, బాధిత మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామని స్పష్టం చేశారు.

## ఉదయనిధి మరోమారు అనుచిత వ్యాఖ్యలు

చెన్నై,: తమిళనాడు మాజీ ఉప ముఖ్యమంత్రి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ మరోసారి సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మూడేళ్ల క్రితం ఉదయనిధి సనాతన ధర్మంపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చుతూ దానిని నిర్మూలించాలని వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. పలువురు కోర్టులలో పిటిషన్లు కూడా వేశారు. తాజాగా, మంగళవారం మధ్యాహ్నం తమిళనాడు అసెంబ్లీలో కూడా ఉదయనిధి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని అసెంబ్లీ వేదికగా ప్రసంగించారు. అసెంబ్లీ కొత్త స్పీకర్‌గా ఎన్నికైన జె.సి.డి. ప్రభాకర్‌ను అభినందిస్తూ చేసిన ప్రసంగంలో ఉదయనిధి స్టాలిన్ ఈ వ్యాఖ్య చేశారు. ఉదయనిధి వ్యాఖ్యలపై తమిళనాడు బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసన్ ఘాటుగా స్పందించారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ఆయన మారలేదని విమర్శించారు. డీఎంకే నిజంగా ఇదే సిద్దాంతాన్ని నమ్మితే ఎన్నికల మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు

హిందూ మతాన్ని నిర్మూలించడమే ఉదయనిధి స్టాలిన్, డీఎంకేల విధానమైతే, దానిని వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఎందుకు ప్రస్తావించలేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచార సమయంలో ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మం నిర్మూలన గురించి ఎందుకు మాట్లాడలేదు. ఎన్నికల ప్రచారం చివరి రోజున 'మేం హిందువులకు వ్యతిరేకం కాదు' అని స్టాలిన్ ఎందుకు చెప్పుకున్నారు'

# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

గౌహతి అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.

హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో, అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి.

## చైతన్య పురం ఎస్టీ కాలనీలో బాలలకు జీవన నైపుణ్యాలపై అవగాహన సదస్సు....

**రేణిగుంట ఉత్తేజిత మే 12.**



రేణిగుంటమండలం చైతన్య పురం ఎస్టి కాలనీలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లైఫ్ స్కిల్స్ మాడ్యూల్స్ జీవన నైపుణ్యాలపై బాలలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ బాల్య దశలోనే జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని స్వీయ గుర్తింపు సమూహ గుర్తింపు విభిన్న రకాల ఆలోచనలలోని తేడాలు ఇతరుల కంటే భిన్నంగా ఆలోచించడం కాలానుగుణంగా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం జీవితంలో ఎదురయ్యే బాల్య దశ నుండి ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కొని నైపుణ్యాలు పెంపొందించుకుని ఇతరుల కంటే భిన్నంగా అభివృద్ధి సాధించాలని బాలలకు సంబోధించారు స్వీయ గుర్తింపులో వ్యక్తుల వయస్సు లింగం విద్యా సామర్థ్యం వైకల్యం ప్రతిభ పిల్లల అభివృద్ధి వివిధ దశల్లో జరుగుతుందని మరియు వారి పరిసరాల ప్రభావంతో పిల్లలకు స్వతంత్రంగా తమ పనులను పూర్తి చేసే అవకాశం కల్పించాలని అప్పుడు తమదైన శైలిలో భిన్నంగా ఆలోచించి అసాధారణంగా తమ శక్తి సామర్థ్యాలు వివిధ రంగాల్లో ప్రదర్శిస్తారని రేణిగుంట మండల కన్వీనర్ జయలక్ష్మి మాట్లాడడం జరిగిందిప్రగతి సిబ్బంది సురేష్ విద్యార్థులు పాల్గొని వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించారు

## పాంచాలినగర్ ' నీళ్ల కొళాయి లీకేజీ ' తక్షణమే మరమ్మత్తు చేయాలి!



లీకేజ్ రిపేర్ చేయమంటే? "కుళాయి బంద్" చేస్తారా.. సారు!

**రేణిగుంట ఉత్తేజిత మే 12.**

రేణిగుంట పంచాయతీ పాంచాలి నగర్ ఐదవ వీధిలో 'నీళ్ల కొళాయి లీకేజీ' తక్షణమే మరమ్మత్తు చేసి ప్రజల సౌకర్యార్థం కొరకు నీళ్లు వచ్చే విధంగా పబ్లిక్ కులాయి రిపేర్ చేయాలని రేణిగుంట సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ మంగళవారం నాడు పత్రిక ప్రకటన ద్వారా రేణిగుంట పంచాయతీ కార్యదర్శిని డిమాండ్ చేశారు. ఈ సమస్య పైన 1100 నెంబర్ కు మే 9వ తేదీన కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో 30 రోజుల్లో గ్రామపంచాయతీ అధికారులు వచ్చి సమస్య పరిష్కరించడం జరుగుతుందని కాల్ సెంటర్ విభాగం తెలియపరచడం దుర్మార్గమని, అత్యవసర సేవల్లో 24 గంటల పబ్లిక్ కులాయి కూడా ఒకటని.. అన్ని విధాల పన్నులు చెల్లించే ప్రజలకు నీళ్ల సౌకర్యం కల్పించడం రేణిగుంట గ్రామపంచాయతీ అధికారుల బాధ్యత అని గుర్తు చేశారు. లీకేజ్ అరికట్టడం అంటే? ఈరోజు పంచాయతీ వాటర్ సిబ్బందిని పంపించి కుళాయి బంద్ చేయడం కాదని తక్షణమే కుళాయి రిపేర్ చేసి నీళ్లు వచ్చే విధంగా చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారని తెలిపారు.

# ఖర్చులు తగ్గింపు...మోడీ నుంచే మొదలవ్వాలి !




మంచో చెడో...ప్రధాని మోడీ చేసిన ఓ సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇంకా మారాల్సి ఉంది. దీనిపై పైనుంచి కింది వరకు చర్చించాలి. అదేంటంటే ఖర్చులు తగ్గించాలి. బంగారం కొనగూడదు.. ఇంధనం తగ్గించుకుని వాహనాలను మూలన పెట్టాలి. లేదా తక్కువ మోతాదులో ఇంధనం వాడుకోవాలి. దేశహితం కోసం ఇది మంచిదే. అయితే ఎవరు ఖర్చులు తగ్గించాలన్నదే ముఖ్యం. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి ముందుగా ఖర్చుల జాబితాను రూపొందించి తగ్గించాలి. ప్రధాని మొదలు, ఎమ్మెల్యేల వరకు ఖర్చులు తగ్గించే ప్రయత్నం నేటినుంచే మొదలు పెడితే మంచిది. ఇందులో ప్రధానంగా రాజకీయ నాయకులు నుంచి తగ్గింపు మొదలైతే దేశం దరిద్రం పోతుంది. ముందుగా వారి జీతభత్యాల్లో కోత పెట్టాలి. వేలకోట్లు జీతభత్యాలు, విమాన ఖర్చులు, కార్లు, కాన్వాయ్‌ల ఖర్చులు వెంటనే కోత విధించాలి. ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు ఇంధన వినియోగం, బంగారం కొనుగోళ్లు, వంట నూనెల వినియోగం 10 శాతం తగ్గించుకుని, ఎరువుల దిగుమతులను 50శాతం మేర తగ్గించి, అనవసర విదేశీ పర్యటనలను మానుకుంటే.. ఏడాదిలో 4500 కోట్ల డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఆదా చేయొచ్చని ఒక అంచనా. అంటే మన కరెన్సీలో దాదాపుగా రూ.4.3 లక్షల కోట్లు అన్న మాట. ఇది మంచి సలహా గనక ఎవరు తగ్గించుకోవాలన్న చర్చ మొదలు పెట్టాలి. అందుకే రాజకీయంగా అవుతున్న దుబారాను ముందుగా తగ్గించాలి. ఈ ఖర్చులు తగ్గితే విదేశీ మారకం నిల్వలు పెరుగుతాయి. దేశ జిడిపి పెరుగుతుంది. ప్రజలకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు దక్కుతాయి. రాజకీయ నాయకులు జీతభత్యాలు, కార్లు, విమానాలు, హెలికాప్టర్ల ఖర్చులు, అనవసరంగా విదేశీ టూర్లు, ఉచిత పథకాలు వంటివన్నింటిపైనా బ్యాన్ విధించాలి. ముందుగా ప్రధాని మోడీ టూర్లు తగ్గాలి. సిఎంల ప్రమాణాలకు సిఎంలను, కేంద్రమంత్రులను పిలవడం వల్ల ఎంత ఖర్చయ్యిందో లెక్కలు చెప్పాలి. అట్టహాసపు ప్రమాణ స్వీకారాల ఖర్చును దేశంపై రుద్దడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. చంద్రబాబు లాంటి వారు హెలికాప్టర్లు వేసుకుని పెన్షన్లు పంచడానికి వెళ్లడాన్ని నిషేధించాలి. అనవసర ఖర్చులతో రాష్ట్ర ఖజనాలను గుల్లచేసిన వారినుంచి ఆ మొత్తాలను రాబట్టాలి. ఇందుకోసం ఎంతటి కఠిన నిర్ణయమైనా తీసుకున్నా ఫర్వాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ బాగా ఉందంటే...అందుకు విదేశీ మారక నిల్వల మొత్తమే రుజువు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఒక దేశం ఎంత ధనికమైనది, ఎంత సురక్షితమైనది అని చెప్పడానికి ఈ ఫారెక్స్ రిజర్వులు కొలమానం లాంటివి. ఇవి తగ్గుతాయంటే మనం దిగుమతులను తగ్గించాలి. మన వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు అమ్ముకోవాలి. ఇక్కడ రైతులు ధాన్యం కొనుగోళ్లు లేక దిగాలు పడుతున్నారు. అందువల్ల దేశీయంగా ఉత్పత్తి అయిన వస్తువులను వాడుదాం. అప్పుడు కూడా భారీగా ఖర్చులు తగ్గుతాయి. మోడీ ఇచ్చిన సలహాలను పాజిటివ్‌గా తీసుకుంటే మంచిదే. అయితే ఇది రాజకీయ నాయకులకు మాత్రమే హెచ్చరిక కావాలి. వారే తమ ఇంటి నుంచి సంస్కరణలు ప్రారంభించాలి. ఇకపోతే ప్రధాని మోదీ తన ప్రసంగంలో బంగారం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడానికి కారణం ఏంటంటే.. భారతీయులు ఏడాదికి సగటున కొనే పసిడి దాదాపు 700-900 టన్నులని అంచనా! దీని విలువ సుమారు రూ.13.69 లక్షల కోట్లు. 2024-25తో పోలిస్తే.. 2025-26లో మన బంగారం దిగుమతులు దాదాపు 24శాతం పెరిగాయి. భారతీయులు కొనే బంగారంలో 90 శాతానికి పైగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నదే. అందుకు మనం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. కాబట్టి మోదీ చెప్పినట్లు ఏడాది పాటు బంగారం కొనకుండా ఉంటే కచ్చితంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై భారం కాస్తంతైనా తగ్గుతుంది. ఇందులో ఉన్నత వర్గాల వారి కొనుగోళ్లే ఎక్కువని గుర్తించాలి. ఉన్నత వర్గాల వారు సైతంబంగారం కొనుగోళ్లు చేపట్టకుండా చూడాలి. బంగారం దిగుముతలపై ఆంక్షలు విధించాలి. దీంతో దేశీయంగా ఇళ్లల్లో మూలుగుతున్న బంగారన్ని బయటకు తీసి ఆదాయ వనరుగా మార్చాలి. ఇవన్నీ చేయగలుగుతామని చెప్పాలి. ఇకపోతే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికార పగ్గాలు చేపట్టినప్పుడు, సామాన్యుడు తన కష్టాలన్నీ తీరిపోతాయని, భవిష్యత్తు బంగారం అవుతుందని కలలుగన్నాడు. కానీ కలలు కల్లలు అయ్యాయి. వస్తూత్పత్తి పెరిగింది. దాన్యం దిగుబడులు పెరిగాయి. కానీ ధరలు అమాంతంగా అంతకు రెట్టింపు అయ్యాయి. విద్యవైద్యం ఖరీదైన వస్తువుగా మారింది. అందుకే ప్రధాని మోడీ మాటలను సానుకూలంగా తీసుకుని నిజాన్ని మాట్లాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అచ్చే దిన్ అన్న మోడీ మంచి రోజులు నిజంగా సామాన్యుడి ముంగిట నిలిచాయా అన్నది కూడా చర్చించాలి. కానీ నినాదాల హోరులో నిజాలు సమాధి అయ్యాయి. ప్రభుత్వ ప్రకటనలు చూస్తుంటే భారతదేశం వెలిగిపోతున్నట్లు కనిపిస్తున్నది. కానీ సామాన్యుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ ఇండియా విప్లవం, మేక్ ఇన్ ఇండియా అంటూ భారీ నినాదలు బయలుదేరాయి. కానీ రాజకీయ నాయకులు బలపడుతున్నారు. ప్రజలు బలహీన పడుతున్నారు. రాజకీయ నాయకులకు ఊడిగం చేసే దౌర్భాగ్యం పెరుగుతోంది. ఒక దేశంగా మనం ఎంత గర్వంగా తలెత్తుకుంటున్నామో, అదే స్థాయిలో అప్పుల భారంతో తల దించుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తున్నది. అందుకే ఖర్చులు తగ్గించుకోవడం అవసరమే. అది రాజకీయ నాయకులు నుంచి మొదలు కావాలి. మోడీ ఒక నిర్ణయం తీసుకుని పార్లమెంటులో చట్టం చేయాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు, పెన్షన్లు ఎత్తేయాలి. విదేశీ టూర్లు, విమాన ఖర్చులపై ఆంక్షలు విధించాలి. ఉచిత పథకాలను ఎత్తేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.


## హనుమాన్ జయంతి సందర్భంగా జపాలి తీర్ధంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు.



**తిరుపతి ఉత్తేజిత మే 12.**

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు ఉదయం తిరుమల శేషాచల అడవుల్లో కొలువై ఉన్న అత్యంత పురాతనమైన, మహిమాన్వితమైన జపాలి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న చైర్మన్ కి హథీరాంజీ మఠం మహంత్ అర్జున్ దాస్ జీ మరియు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు శివనారాయణ, వేణుగోపాల్ ఆధ్వర్యంలో చైర్మన్ కి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం అర్చకులు వేద మంత్రోచ్చారణల తో చైర్మన్ కి ఆశీర్వచనం పలికి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ:హనుమత్ జన్మస్థలమైన అంజనాద్రి పై వెలసిన జపాలి దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు.హనుమంతుడిని హనుమాన్ జయంతి వేళ భక్తులందరికీ ఆ హనుమంతుడి ఆశీస్సులు లభించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, హథీరాంజీ మఠం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఏపీ వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ నూతన చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జీ.నాగముని



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 12:**

కర్నూలు పట్టణంలోని, ఉర్దూ భవన్ లో ఏపీ వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ నూతన చైర్మన్ టి.రామచంద్రుడు ని ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ ఉ ఉమ్మడి జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయవాది జి.నాగముని, న్యాయవాదులు మోహన్, అయ్యస్వామి, రామచంద్రుడు, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని ఉమ్మడి కర్నూలు జిల్లాలో వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కొరకు, ముస్లిం సోదరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని నూతన చైర్మన్ కు విన్నవించడం జరిగింది.

# విదేశీ మారక నిల్వలు పెంచడం ఎలా ?

### దిగుమతులు దెబ్బతీస్తుంటే తెలియదా?

### ఎగుమతులను విస్మరించడంతోనే సమస్య

న్యూఢిల్లీ: మనవిదేశా మారక నిల్వలు పెరగాలంటే ఎగుమతులు పెరగాలి. దిగుమతలు తగ్గాలి. ఈ సూత్రాన్ని పాటించాల్సిన పాలకులు దీనిని పట్టించుకోవడం లేదు. పంటల దిగుబడి పెరుగు తున్నా వాటిని ఆదయ వనరుగా మార్చుకోవడంలో కేంద్రం విఫలం అవుతోంది. విదేశీమారక నిల్వలు తగ్గిపోతుంటే విదేశీ పెట్టుబడిదారులు ఆ దేశంలో తాము పెట్టిన పెట్టుబడులను వెనక్కి తీసేసుకుంటారు. సాధారణంగా 7-10 నెలలపాటు ముడిచమురు దిగుమతులకు సరిపడా విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఉంటే ఆ దేశ పరపతి బాగున్నట్టుగా అంచనా వేస్తారు. 1991లో మన దేశం వద్ద కేవలం 2 వారాలకు సరిపడా మాత్రమే విదేశీ మారక ద్రవ్య నిల్వలున్నాయి. అందుకే మన బంగారాన్ని లండన్‌కి పంపి తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆనాటి చంద్రశేఖర్ ప్రభుత్వం బంగారం తాకట్టు పెట్టింది. పివి నరసింహారావు ప్రధాని అయ్యాక ఆర్థిక సంస్కరణలు చేపట్టడంతో దేశం దారికి వచ్చింది. తాకట్టు పెట్టిన బంగారాన్ని వడిపంచుకోగలిగాం. దీంతో మళ్లీ మనదేశ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందంటే ఆ మహానుభావుడి చొరవే కారణం. ఇప్పుడు మోడీ కూడా అలాంటి చొరవ లేదా సంస్కరణలకు దిగాలి. మూడీస్, ఎస్ అండ్ పి, ఫిచ్ వంటి అంతర్జాతీయ సంస్థలు.. ఫారెక్స్ రిజర్వ్ ఎక్కువగా ఉన్న దేశాలకు మంచి రేటింగ్ ఇస్తాయి. ఆ రేటింగ్ ఎంత ఎక్కువ ఉంటే అంత తక్కువ వడ్డీకి అప్పులు లభిస్తాయి. ఒక దేశం విదేశాల నుంచి అప్పు తీసుకోవాలనుకుంటే.. ఆయా దేశాలు సదరు దేశం వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఎంత ఉన్నాయనే విషయాన్నే చూస్తాయి. ఇప్పుడు మన వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు దాదాపు 9 నుంచి 11 నెలలకు సరిపడా ఉన్నప్పటికీ.. పరిస్థితులు మన చేతుల్లో లేవు. పశ్చిమాసియాలో యుద్ధం ఇప్పట్లో ముగిసేలాగా కనిపించట్లేదు. ముడిచమురు ధరల భారంతోపాటు.. ఎరువుల ధరలు కూడా భారీగా పెరిగిపోయే ప్రమాదం కనపడుతోంది. అంటే వాటి దిగుమతుల కోసం చేయాల్సిన ఖర్చు మరింతగా పెరిగిపోయి డాలర్ల రిజర్వు అనుకున్నదానికంటే వేగంగా కరిగిపోయే ముప్పుంది. దీనికితోడు.. మనకు వచ్చే విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచి వచ్చేవే. అక్కడున్న భారతీయులు మనదేశంలో ఉన్న తమ కుటుంబసభ్యులకు పంపే డబ్బు కారణంగా విదేశీ మారకం భారీగా పెరిగింది.. యుద్ధం దెబ్బకు అతలాకుతలమైన గల్ఫ్ దేశాల్లో ఉంటున్న మనవాళ్లు పంపే డబ్బు తగ్గిపోతోంది. దీనికితోడు.. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన ఎగుమతులకు, తద్వారా మనకు రావాల్సిన డాలర్లకు కూడా ఆటంకం కలుగుతోంది. ఒకవైపు మనకు రావాల్సిన విదేశీ మారక ద్రవ్యంలో కోత పడుతుండగా, మరోవైపు మన వద్ద ఉన్న నిల్వలు కరిగిపోతున్నాయి. 2025-26 బడ్జెట్ అంచనాల ప్రకారం.

ఉత్తేజిత దినపత్రిక

# శశి విద్యాసంస్థల డైరెక్టర్ బి. కిరణ్ కుమార్ పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**విద్యార్థి-యువజన-ప్రజా సంఘాల జె.ఏ.సి హర్షం**

**తిరుపతి ఉత్తేజిత మే 12.**



తిరుపతి వరదరాజనగర్‌లోని శశి విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన దళిత మహిళ జె. మంగారాణి పై జరిగిన కుల వివక్ష, మానసిక వేధింపుల ఘటనలో నిందితుడు డైరెక్టర్ బి. కిరణ్ కుమార్ పై ఎట్టకేలకు పోలీసులు కేసు నమోదు చేశారు.గత ఐదు నెలలుగా జె. మంగారాణి ఒంటరి పోరాటం చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో, బాధితురాలు విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు, మహిళా సంఘాల జె.ఏ.సి నాయకులను ఆశ్రయించారు. జె.ఏ.సి ఆధ్వర్యంలో తిరుపతిలో నిరసనలు, అధికారులకు వినతులు, అంబేద్కర్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన అనంతరం ప్రభుత్వ యంత్రాంగం కదిలింది.అలిపిరి పోలీస్ స్టేషన్‌లో నిన్న (11-05-2026) బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎఫ్.ఐ.ఆర్. నెం. 171/2026, సెక్షన్లు: బి.ఎన్.ఎస్ 108, బి.ఎన్.ఎస్ 3(2), ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు.

ఈ సందర్భంగా జె.ఏ.సి నాయకులు మాట్లాడుతూ, "ఒక దళిత మహిళా ప్రిన్సిపాల్‌ను 'తక్కువ కులం' అని తిట్టి, ఉద్యోగం నుండి అర్ధాంతరంగా తొలగించి ఆత్మహత్యకు పురికొల్పిన ఘటనలో డి.ఈ.ఓ, కలెక్టర్ పట్టించుకోకపోయినా, ప్రజా ఉద్యమం వల్లే పోలీసులు దిగివచ్చి కేసు నమోదు చేశారు" అని తెలిపారు.

బాధితురాలు మంగారాణి స్పందన: "నాకు న్యాయం జరుగుతుందని నమ్మకం వచ్చింది. నన్ను నమ్మి నిలబడిన విద్యార్థి సంఘాలకు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్, రాయలసీమ ఓ.బీ.సీ విద్యార్థి సంక్షేమ సంఘం నాయకులు విజయ్ ఉత్తరాది, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి, మాజీ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రావూరి ప్రసాద్, వై.ఎస్.ఆర్.సి.పి విద్యార్థి విభాగం నాయకులు ప్రేమ్ కుమార్, ఎస్.ఎఫ్.ఐ నాయకులు అక్బర్, పవిత్ర, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ, నేషనల్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ సాగర్, సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యదర్శి గండి కోట సుబ్రహ్మణ్యం, ఈతోడు నాగార్జున, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి హెచ్. లోకేష్, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సోము శేఖర్ ఆచారి, భారతీయ నిరుద్యోగుల పార్టీ అధ్యక్షులు పోతులూరి మాసుమ్ ఇండియా, అంబేద్కర్ భవన్

కన్స్ట్రక్షన్ కమిటీ సభ్యులు రమేష్ బాబు, గిరిజన విద్యార్థి సంఘాల నాయకులు బి. వినోద్ రాథోడ్, వెంకటేష్ నాయక్, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శశి కుమార్, ఎం.ఎల్.ఎస్.ఎ అధ్యక్షులు సుందర్ రాజు, నిఘా నేత్ర స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు హరి నాయక్, నవ సమాజ ఫెడరేషన్ నాయకులు బి. తేజ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.త్వరితగతిన బాధిత దళిత మహిళ ప్రిన్సిపాల్‌కు న్యాయం చేయాలని అధికారులను కోరారు. అలాగే ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి ఎస్.పి సుబ్బారాయుడు, డి.ఎస్.పి భక్తవత్సలం, అలిపిరి సి.ఐ రామ్ కిషోర్, అలిపిరి ఎస్.ఐ దుర్గా ప్రసాద్‌లకు విద్యార్థి, యువజన, మహిళా, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలో ప్రాజెక్టు పనులు, భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి...జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్...

**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ ఉత్తేజిత , మే 12:**




జిల్లాలో జరుగుతున్న వివిధ రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణం మరియు పారిశ్రామిక భూసేకరణ పనులను నిర్ణీత గడువులోగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావుతో కలిసి ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ, నాయుడుపేట పారిశ్రామిక ప్రాంతాలు, వైజాగ్-చెన్నై కారిడార్ పైప్‌లైన్ పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వెంటనే ముగించాలని సూచించారు. ముఖ్యంగా భూములకు సంబంధించి కోర్టులో ఉన్న వివాదాలను త్వరగా పరిష్కరించాలని, ఆన్‌లైన్ భూ రికార్డుల్లో ఉన్న సమస్యలను సత్వరమే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కీలకమైన నడికుడి-శ్రీకాళహస్తి, ఏర్పేడు-పూడి, తిరుపతి-కాట్పాడి వంటి రైల్వే పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.

?రహదారుల విషయానికి వస్తే నాయుడుపేట-రేణిగుంట, రేణిగుంట-చెన్నై మార్గాల్లో ఆరు వరుసల రహదారి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, ఇందుకు అవసరమైన భూసేకరణ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. విమానాశ్రయం, విద్యా సంస్థలు మరియు గృహ నిర్మాణ లేఅవుట్లకు సంబంధించిన భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. నీటిపారుదల, అటవీ, రహదారులు మరియు భవనాల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.

?ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి, సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, అనురాధ, రోజ్ మాండ్, భూ సర్వే రికార్డుల అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, సెక్షన్ అధికారులు భాస్కర్, చంద్రశేఖర్, భార్గవి, శివప్రసాద్ మరియు భూసేకరణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్‌లో గంజాయి వ్యతిరేక అవగాహన సదస్సు...

**మత్తుతో జీవితాలను చీకటిమయం చేసుకోవద్దు..సీఐ జయచంద్ర హెచ్చరిక...**

**రేణిగుంట, ఉత్తేజిత మే 12:**




యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని తిరుపతి జిల్లా ఈగిల్ టీమ్ సీఐ జయచంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో 'ఈగిల్' ఆధ్వర్యంలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ జయచంద్ర మాట్లాడుతూ.. సమాజానికి శాపంగా మారిన గంజాయిని నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థులు, యువత సరదా కోసం అలవాటు చేసుకునే వ్యసనాలు వారి జీవితాలను చీకటిమయం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి రవాణా చేసినా, విక్రయించినా లేదా వినియోగించినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి సాగు, రవాణా లేదా విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1907 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.సమాజం నుండి గంజాయిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈగిల్ టీమ్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు మరియు స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. "డ్రగ్స్ వద్దు.. బ్రో" అంటూ రాసి ఉన్న ప్లకార్డులతో అవగాహన కల్పించారు.

# శ్రీ శ్రీ శ్రీ తాతయ్యగుంట గంగమ్మకు వైభవంగా 'సారె' సమర్పించిన.. ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్....





**తిరుపతి ఉత్తేజిత మే 12.**

తిరుపతి శ్రీ శ్రీ శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ తమ సతీమణి గౌరీ , సోదరులు వెంకటేశ్వర ప్రసాద్ , శివ ప్రసాద్ తో కలిసి కుటుంబసమేతంగా సాంప్రదాయబద్ధంగా సారే ఊరేగింపును నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో సంప్రదాయాలను గౌరవిస్తూ, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు-కుంకుమ, గాజులు మరియు పండ్లను సమర్పించారు.

తిరుపతి నగరంలో జాతర సందర్భంగా ఏర్పడిన ఆధ్యాత్మిక వాతావరణం భక్తులతో కళకళలాడింది. వీధులన్నీ భక్తి గీతాలతో, సాంప్రదాయ నినాదాలతో సందడిగా మారాయి. గ్రామదేవత గంగమ్మ తల్లి జాతర ప్రతి సంవత్సరం స్థానిక సంస్కృతి, ఐక్యత మరియు ఆధ్యాత్మిక భావనలకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ సందర్భంగా నిర్వహించిన సారే ఊరేగింపు కార్యక్రమం సాంప్రదాయ విలువలను ప్రతిబింబిస్తూ, ప్రాంతీయ ఆచారాలకు గౌరవాన్ని చాటింది.

డా. పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ, గంగమ్మ తల్లి ఆశీస్సులతో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, సామాజిక సమగ్రత మరియు సాంస్కృతిక పరిరక్షణకు ఇటువంటి పండుగలు దోహదపడతాయని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా పాల్గొనడం ద్వారా సాంప్రదాయాలకు మరింత బలాన్ని చేకూర్చినట్లయిందని తెలిపారు.

ఈ జాతర సందర్భంగా తిరుపతి నగరంలో భక్తుల రద్దీ పెరిగి, ప్రాంతమంతా ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయింది. స్థానిక ప్రజలు మరియు భక్తులు ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం పొందారు. సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి, ఐక్యత మరియు సాంస్కృతిక పరిరక్షణకు ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది.

# శ్రీ ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలో : ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**: మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 12:**





ఆయురారోగ్యాలను ప్రసాదించి అంజనీ పుత్రుడు, భక్తశ్రేష్ఠుడు, సంకటమోచనుడు అయిన శ్రీ హనుమంతుడి జయంతి సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గం మిద్తూరు మండలం చెక్కుచెర్ల బాట సమీపంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం: భక్తులకి తాగునీటి సౌకర్యాల కోసం బోరు వేయించి నియోజకవర్గ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయురారోగ్యాలను ప్రసాదించి అంజనీ పుత్రుడు, భక్తశ్రేష్ఠుడు జీవితాల్లో ధైర్యం, భక్తి, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని హృదయపూర్వకంగా కోరుకోవడం జరిగిందన్నారు.

ముఖ్యముగా వాయు పుత్రుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో కళకళలాడాలని ఆకాంక్షిస్తున్నానరు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, సుధాకర్ యాదవ్, పల్చని మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వి ఎల్ టీడీసీ ఏర్పాటుకు కొంత సమయం ఇవ్వండి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 12 :**



నంద్యాల జిల్లా ఆత్మకూరు ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఆత్మకూరు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి బస్సు ఇన్స్పెక్షన్ నిమిత్తం వీ ఎల్ టి డి సి పరికరం ఏర్పాటు మరింత సమయం కేటాయించాలని వినతి పత్రం ద్వారా మంగళవారం తెలియజేయడంతో ఆత్మకూర్ ఆర్డీవో స్పందించిమీ సమస్యపై ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.

# రైతులు సంపూర్ణంగా ఒకే పంట పై ఆధారపడకూడదు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ మే 12:**




రసాయనిక ఎరువులు వి ని యొ ా గ ం త గ్గిం చా లి వ్ర న స్తు త ం ఉల్లిసాగు అధిక విస్తీర్ణం పెరగడం వాళ్ళ మార్కెట్ లో ధరల పతనం, అధిక ఉత్పత్తి వ్యయం, తెగుల్ల సమస్యలు మరియు రైతులకు లాభాదాయకత తగ్గుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి, ఈ నేపథ్యంలో రైతులు సంపూర్ణంగా ఒకే పంట పై ఆధారపడకుండా పంటల వైవిధయికరణ వైపు దృష్టి సారించడం అవసరం అని ఉద్యాన అధికారి తేజస్విని అన్నారు.. దామాగట్ల గ్రామంలో ఉల్లి పైన అవగాహన జరపడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంప్రదాయా ఉల్లి సాగు బదులుగా మీశ్రమ పంటలు మరియు అంతర పంటలు చేపట్టాలని సూచించారు. లోకల్ విత్తనాల స్థానంలో ఇంప్రూవ్డ్ రకాలు వినయోగించాలని చెప్పారు. నీటి పొదుపు మరియు అధిక దిగుబడి కోసం డ్రిప్ సిస్టం తో కూడిన రైజడ్ బెడ్ టెక్నాలజీ వాడాలన్నారు. మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పండ్ల తోటల సాగు ముఖ్యనంగా అరటి, బొప్పాయి మామిడి, జామ, చీని, డ్రాగన్ ఫ్రూట్ దీర్ఘకాళిక ఆదాయం పంటల వైపు దృష్టి పెట్టాలని కో రరు. నీటి వనరులు మరియు నెల అనుకూలత ఉన్న ప్రాంతాల్లో ఆయిలపామ్ వేసుకోమని కోరారు. అనంతరం అగ్రికల్చర్ అసిస్టెంట్ శాంతిరాజు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు అయిన యూరియా . భాస్వరం ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయ దిశగా రైతన్నలు తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు అందుకోవడమే తమ ఉద్దేశమని తెలిపారు ప్రస్తుతం పి యం డి యస్ విత్తనాలు ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిముల్లా షాఖాద్రీ , గ్రామ రైతులు ఉసేనయ్య, విల్సన్,నాగభూషణప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల ధరలు పెంచొద్దు:సిపిఎం




**ఆత్మకూరు ఉత్తేజిత**

ఆత్మకూరు :పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని, ఈ సీజన్‌లో వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల ఎరువులను కొరత లేకుండా సరఫరా చేయాలని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . యుద్ధం సాకుతో ఎరువుల కంపెనీలు ఎరువుల ధరలు పెంచడాన్ని విమర్శించారు.యుద్ధం ప్రభావంతో ఉత్పత్తి ఖర్చులు పెరిగితే కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలి తప్ప ధరలు పెంచడానికి అనుమతినివ్వడం రైతులను ముంచడమే. ఇప్పటికే గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పెట్టుబడి పెట్టలేక అప్పులపాలవుతున్నారు. ఇప్పుడు ఎరువుల ధరలు పెరగడం వల్ల రైతును వ్యవసాయం నుండి బేధఖల్ చేయడమే. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుండగానే ఎరువుల ధరలు పెంచడం రైతాంగానికి మోయలేని భారమవుతుంది. ఒక్కో బస్తాకు రూ.125-300లు పెంపుదల వలన రాష్ట్ర రైతాంగంపై రూ.800 కోట్ల భారం పడనున్నది. వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఎరువుల ధరలు పెంచకుండా, బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఎరువుల ధరలు రైతాంగంపై పడకుండా చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఎరువుల సబ్సిడీని పెంచి ఎరువుల ధరలు పెరగకుండా చూడాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి.రామ్ నాయక్,ఏ సురేంద్ర,జి నాగేశ్వరావు,, షేక్ ఇస్మాయిల్,వీరన్న భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశీయ సూచీలకు భారీ లాభాలు..

## సెన్సెక్స్ 1100ం.. నిఫ్టీ 22,800 పైకి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో వరుసగా రెండోరోజూ సూచీలు లాభపడ్డాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1200 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 22,800 ఎగువన ముగిసింది. అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిశాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌లో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క సెషన్‌లో రూ.6.85 లక్షల కోట్లు పెరిగి రూ.400.03 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 74,608.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,169.95) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,385.76 గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1131.31 పాయింట్లు లాభపడి 75,301.26 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 325.55 పాయింట్ల లాభంతో



22,834.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 బలపడి 86.54గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలు చవిచూశాయి. అతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.11 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 3034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవే..**

నిన్నటి అమెరికా మార్కెట్లతో పాటు, నేడు ఆసియా మార్కెట్లలో ర్యాలీ కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లలోనూ అది ప్రతిబింబించింది. చైనా ఉద్దీపన చర్యల కారణంగా హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2 శాతం మేర లాభంతో మూడేళ్ల గరిష్ఠానికి చేరింది.

అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో చైనా తీసుకున్న ఉద్దీపన చర్యలకు దిగింది. వినియోగాన్ని పెంచేందుకు అక్కడి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంతో ఆ దేశం నుంచి మెటల్‌కు డిమాండ్ పెరుగుతుందనే అంచనాలతో ఆ రంగ స్టాక్స్ లాభపడ్డాయి. వాణిజ్య యుద్ధభయాలతో చాలాకాలంగా మార్కెట్లు నష్టాల్లోనే ట్రేడయ్యాయి. వరుస నష్టాల నేపథ్యంలో చాలా కంపెనీల స్టాక్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని విశ్లేషకులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేయడం మార్కెట్‌కు కలిసొచ్చింది. భారత వాణిజ్యలోటు మూడున్నర ఏళ్ల కనిష్ఠానికి దిగడం మార్కెట్‌కు సెంటిమెంట్‌ను బలపరిచింది. 2025 ఆర్థిక సంవత్సరంలో క్యూ3లో జీడీపీ వృద్ధి 6.2 శాతంగా నమోదు కావడం, పారిశ్రామిక ఉత్పత్తి లో 5.1 శాతం పెరుగుదల, స్థూల పన్ను వసూళ్లలో 16 శాతం పెరుగుదల, రిటైల్ ద్రవ్యోల్బణం 3.6 శాతానికి తగ్గడం సానుకూల అంశాలు మార్కెట్ ర్యాలీకి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# త్వరలో పెరగనున్న టాటా మోటార్స్ వాహన ధరలు




2025, ఏప్రిల్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాలతో సహా తన ప్రయాణీకుల వాహన ధరలను పెంచాలని యోచిస్తున్నట్లు టాటా మోటార్స్ ఈరోజు(మంగళవారం) తెలిపింది. పెరుగుతున్న ఖర్చుల ప్రభావాన్ని పాక్షికంగా భర్తీ చేయడానికి ఈ ధరల సర్దుబాటు చేపట్టబోతున్నట్లు సంస్థ పేర్కొంది. మోడల్, వేరియంట్‌ను బట్టి పెంపు పరిధి మారుతుందని టాటా మోటార్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది జనవరిలోనే, కంపెనీ తన ప్రయాణీకుల వాహన పోర్ట్‌ఫోలియో ధరలను 3 శాతం వరకు పెంచింది. టాటా మోటార్స్ వివిధ రకాల ప్యాసింజర్ వాహనాలను విక్రయిస్తోంది. వాటిలో రూ.5 లక్షల నుంచి రూ.25.09 లక్షల ధరల(ఎక్స్-షోరూమ్ దిల్లీ) వరకు ఎలక్ట్రిక్ వాహనాలు కూడా ఉన్నాయి. టాటా మోటార్స్ తన వాణిజ్య వాహనాల శ్రేణి ధరలను సైతం వచ్చే నెల నుంచి 2 శాతం వరకు పెంచనున్నట్లు సోమవారం తెలిపింది. మారుతి సుజుకీ ఇండియా కూడా తన మొత్తం మోడల్ శ్రేణి ధరలను వచ్చే నెల నుంచి 4 శాతం వరకు పెంచాలని యోచిస్తున్నట్లు ఇప్పటికే తెలిపింది.

## జెప్టోలో యాపిల్ ఉత్పత్తులు.. నిమిషాల్లోనే డెలివరీ



ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ జెప్టో తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే రోజువారీ ఆర్డర్లలో కొత్త మైలురాయిని సొంతం చేసుకుంటున్న సంస్థ తాజాగా తన ప్లాట్‌ఫామ్‌లో యాపిల్ ఉత్పత్తులను జోడించినట్లు తెలిపింది. వివిధ రకాల యాపిల్ ఉత్పత్తులను ఎంపిక చేసిన నగరాల్లో కేవలం 10 నిమిషాల్లోనే డెలివరీ చేయనుంది. ఈ విషయాన్ని కంపెనీ సీఈఓ అదిత్ పలిచా లింక్డిన్ వేదికగా తెలిపారు. "గత 60 రోజుల్లో యాపిల్ ఉత్పత్తుల కోసం పెద్ద సంఖ్యలో వినియోగదారులు మా ప్లాట్‌ఫామ్‌ని ఆశ్రయించారు. మేము దాన్ని గుర్తించాం. అందుకే ప్లాట్‌ఫామ్‌లోయాపిల్ ప్రొడక్ట్స్‌ని అందిస్తున్నాం. ఈరోజు నుంచే డెలివరీ చేయనున్నాం. దీని కోసం సహకరిస్తున్న జెప్టో ఎలక్ట్రానిక్ బృందానికి ధన్యవాదాలు" అని పలిచా పేర్కొన్నారు. సోషల్‌మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. యాపిల్ 16ఈ, ఎయిర్‌పాడ్స్, ఐప్యాడ్‌లను క్షణాల్లోనే డెలివరీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. క్విక్ కామర్స్ విభాగంలో ఇప్పటికే రాణిస్తున్న స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, బ్లింకిట్, బిగ్‌బాస్కెట్ ఈ సంస్థలన్నీ ఇప్పటికే ఐఫోన్‌తో పాటు ఇతర యాపిల్ ఉత్పత్తుల్ని డెలివరీ అందిస్తున్నాయి.

## ఈ జనరేషన్‌కు ఆ సామర్థ్యాలు లేవు.. ఓ సంస్థ సీఈఓ కామెంట్స్ వైరల్

ప్రస్తుతం జనరేషన్ గురించి సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తోంది. తాజాగా వీరి గురించి బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థ CEO ఆశిష్ గుప్తా కీలక విషయాలను వెల్లడించారు. ఆశిష్ లింక్డ్‌ఇన్‌లో చేసిన ఒక పోస్ట్‌లో జనరేషన్ %% గురించి కీలకమైన అంశాలను ప్రస్తావించారు. ఈ జనరేషన్ రీల్స్ చేయడం, డిజిటల్ ట్రెండ్స్, వైరల్ కంటెంట్ సృష్టించడంలో చాలా నైపుణ్యం కలిగివుంటారు. కానీ, వీరికి ప్రాథమిక గణితం, ఆర్థిక అక్షరాస్యత, మంచి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం చాలా తక్కువగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**సీఈఓ అనుభవం**

ఆ పోస్ట్‌లో ఆశిష్ గుప్తా తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. ఇటీవల ఒక ప్రముఖ సంస్థలో క్యాంపస్ నియామక ప్రక్రియలో, %దీదీూ, దీజాూ% వంటి డిగ్రీలతో ఉన్న కొత్త గ్రాడ్యుయేట్లను నియమించుకోవడంపై ఆయన చర్చించారు. ఈ సందర్భంలో 50 మందికి పైగా విద్యార్థులను ఒక గణిత ప్రశ్నను అడిగినట్లు చెప్పారు. ఒక కారు మొదట 60 కి.మీ. 30 కి.మీ వేగంతో, తర్వాతి 60 కి.మీ, 60 కి.మీ వేగంతో ప్రయాణిస్తే, దాని సగటు వేగం ఎంత? అని అడిగినట్లు తెలిపారు. ఈ ప్రశ్నకు కేవలం ఇద్దరు విద్యార్థులే సరైన సమాధానం ఇచ్చారని వెల్లడించారు. కానీ మిగిలినవారు మాత్రం దీనిని సరైన విధంగా పరిష్కరించడానికి చాలా ఇబ్బంది పడినట్లు చెప్పారు.

దీనిని బట్టి చూస్తే సోషల్ మీడియా ప్రభావం ప్రస్తుతం జనరేషన్ పై ఏ మేరకు ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ జనరేషన్ ఎక్కువగా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, వైరల్ కంటెంట్, డిజిటల్ ట్రెండ్‌ల గురించి మాత్రమే ఆలోచిస్తున్నారని ప్రస్తావించారు. కానీ ప్రాథమిక గణిత సమస్యలను పరిష్కరించడం లేదా ఆర్థికంగా సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాలు మాత్రం వీరికి లేవని అనిపించినట్లు వెల్లడించారు.

విమర్శలు వచ్చినప్పుడు..



## రూ.199 ప్లాన్ అదుర్స్..

దేశ టెలికాం రంగంలో పోటీ క్రమంగా మరింత పెరుగుతోంది. ఈ క్రమంలోనే రీఛార్జ్ ప్లాన్ల విషయంలో ఆయా సంస్థలు పోటీ పడి మరి ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. ఈ నేపథ్యంలో %దీూచీూ% (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) తాజాగా మరో క్రేజీ ఆఫర్ ప్రకటించింది. వినియోగదారుల కోసం 84 రోజుల ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ కొత్త ప్లాన్ వినియోగదారులకు అనేక ప్రయోజనాలను అందిస్తోంది. డేటా, కాలింగ్ వంటి అనేక సేవలను అందిస్తోంది.

ఈ రూ.599 ప్లాన్ ద్వారా రోజుకు 3+దీ హై స్పీడ్ డేటా అందిస్తున్నారు. ఈ క్రమంలో మొత్తం 84 రోజుల పాటు రోజుకు 3+దీ హై స్పీడ్ డేటా, అంటే మొత్తం 252+దీ డేటా వినియోగంలోకి రానుంది. దీనిని గేమింగ్, వీడియో స్ట్రీమింగ్ సహా పలు రకాల పనులను ఉపయోగించుకోవచ్చు. అంటే ఈ లెక్కన చూస్తే నెలకు 199 రూపాయలు మాత్రమే పడనుంది. ఈ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ అందించబడతాయి. అంటే, మీరు ఎన్ని కాల్స్ అయినా చేసుకోవచ్చు. అలా మీరు ఇతర నెట్‌వర్క్‌లతో కూడా లిమిట్ లేకుండా మాట్లాడుకోవచ్చు. దీంతోపాటు 100 ఉచిత ూమీలు ప్రతిరోజూ లభిస్తాయి. ఇది మీకు రోజువారీ కమ్యూనికేషన్‌కు ఉపయోగపడుతుంది.

ఈ 84 రోజుల ప్లాన్ ప్రధానంగా దీర్ఘ కాలం రీఛార్జ్ చేసుకునే అవసరం లేకుండా ఉంటుంది. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం చూస్తున్న వినియోగదారులు, ఇలాంటి ప్లాన్‌ను ఎంచుకోవడం ద్వారా అవసరమైన అన్ని సేవలను పొందవచ్చు. దీంతో ఈ ప్లాన్ ద్వారా మీరు వారానికి లేదా నెలకు రీఛార్జ్‌లు చేయాల్సిన అవసరం లేకుండా, డేటా, కాలింగ్ సేవలను ఈజీగా పొందవచ్చు.

# ఇన్వెస్టర్లకు శుభవార్త.. త్వరలో అమెజాన్ ఐపీఓ




ఇన్వెస్టర్లకు గుడ్ న్యూస్ రాబోతుంది. ఎందుకంటే అమెరికాకు చెందిన ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ కూడా ఇండియాలో తన భారతీయ విభాగాన్ని సపరేట్ చేసి స్టాక్ మార్కెట్లో ఐపీఓకు రావాలని చూస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే కంపెనీ వర్గాలు చర్చలు ప్రారంభించినట్లు తెలిసింది. ఈ క్రమంలో అమెజాన్ తన వాల్ స్ట్రీట్ బ్యాంకింగ్ భాగస్వామి జేపీ మోర్గాన్‌తోపాటు భారతదేశంలోని పెట్టుబడి బ్యాంకులతో చర్చలు ప్రారంభించిందని ఓ నివేదిక తెలిపింది.

**ఇప్పటికే పలు బ్యాంకులతో..**

ఈ నేపథ్యంలో గత వారం అమెజాన్ ఇండియా దీని కోసం 8 నుంచి 10 పెట్టుబడి బ్యాంకులను ఆహ్వానించింది. భారత నిబంధనల ప్రకారం, దేశీయ కంపెనీలు మాత్రమే ఇన్వెంటరీ ఆధారిత ఇ-కామర్స్ మోడల్ కింద పనిచేస్తాయి. తద్వారా వేగవంతమైన డెలివరీలు, షిప్పింగ్ ఖర్చులను తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది.

అయితే, విదేశీ సంస్థలు కొనుగోలుదారులు, విక్రేతల మధ్య మధ్యవర్తిగా పనిచేసే మార్కెట్ ప్లేస్ మోడల్ విధానాన్ని అనుసరించాలి. ఈ నియంత్రణ అంతరం చాలా కాలంగా అమెజాన్‌కు సవాలుగా మారింది. మరోవైపు ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ జియోమార్ట్ వంటి స్వదేశీ కంపెనీలతో సమర్థవంతంగా పోటీ పడే సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది.

**2030 నాటికి**

ఈ నిర్ణయం ద్వారా అమెజాన్ ప్రధానంగా స్థానిక డేటా అవసరాలు, భారతదేశంలో ప్రత్యక్ష జాబితాను నిర్వహించగల సామర్థ్యాన్ని కల్గి ఉంటుందని నివేదిక తెలిపింది. ఈ క్రమంలో మార్కెట్లో ఖర్చులు తగ్గిపోయి, వ్యాపారం పెరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటికే భారతదేశంలో ఈ-కామర్స్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇంటర్నెట్ వ్యాప్తి, డిజిటల్ చెల్లింపు పరిష్కారాలు పెరుగుతున్నాయి. దీంతో ఈ పరిశ్రమ 2030 నాటికి 350 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో ఈ విభాగంలో అపారమైన వృద్ధి అవకాశం ఉందని చెబుతున్నారు.

**వ్యూహాత్మక చర్యలు**

ఈ నేపథ్యంలో భారతదేశంలో తన వ్యాపారాన్ని విస్తరించడానికి అమెజాన్ వ్యూహాత్మక చర్యలు తీసుకుంటోంది. కంపెనీ ఇటీవల బెంగళూరులో తన క్విక్-కామర్స్ సర్వీస్ అమెజాన్ నౌను ప్రారంభించింది. దీని వల్ల వేగవంతమైన డెలివరీతో వినియోగదారులకు ఎలక్ట్రానిక్స్ అమ్మకాలు జరుగుతాయి. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి కంపెనీలు వచ్చిన నేపథ్యంలో మార్కెట్లో పోటీ ఎక్కువైంది.

**ఫ్లిప్‌కార్ట్ కూడా..**

అంతేకాదు ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ తన స్వస్థలాన్ని భారతదేశానికి మార్చే ప్రక్రియలో ఉంది. 2025 లేదా 2026 ప్రారంభంలో %ఖూూ%కి రావాలని ప్లాన్ చేస్తోంది. అమెజాన్ తన స్పిన్‌ఆఫ్‌తో ముందుకు సాగితే, అది భారత మార్కెట్లో తన పట్టును బలోపేతం చేసుకోనుంది. దీంతో స్థానిక మార్కెట్లో ఆయా సంస్థల మధ్య పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది.

## షార్క్‌ట్యాంక్' షోలో తెలుగు షార్క్.. శ్రీకాంత్ బొల్లా!



యువ వ్యాపారవేత్తలను ప్రోత్సహిస్తూ.. వారి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టేందుకు 'సోనీ లీవ్' ఛానల్ నిర్వహిస్తున్న కార్యక్రమం 'షార్క్ ట్యాంక్ ఇండియా'. ప్రస్తుతం నాలుగో సీజన్ ప్రసారమవుతోంది. ఇందులో అనుమప్ మిట్టల్ (షాదీ.కామ్), అమన్ గుప్తా (బోట్), వినీత సింగ్ (షుగర్ కాస్మోటిక్స్), నమితా థాపర్ (ఎమ్‌క్యూర్ ఫార్మా), పీయూష్ బన్సల్ (లెన్స్‌కార్ట్) షార్క్‌లుగా వ్యవహరిస్తుంటారు. మరికొంత మంది గెస్ట్ షార్క్‌గా వచ్చి పెట్టుబడులు పెడుతుంటారు. తాజాగా తెలుగు దివ్యాంగ వ్యాపారవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ అధినేత శ్రీకాంత్ బొల్లా కూడా ఈ కార్యక్రమంలో భాగమయ్యారు. షార్క్‌లో ఒక్కరిగా మారి స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారు. ఈ ఎపిసోడ్‌కు సంబంధించి సోనీలివ్ ఓ ప్రోమోను విడుదల చేసింది.

# స్టార్‌లింక్‌కు భారత్‌లో స్పెక్ట్రమ్

శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కోసం అపర కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ తో దేశీయ అగ్రగామి టెలికాం సంస్థలు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో మరికొద్ది రోజుల్లో భారత్‌లో స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే, దీనికి అనుమతులిచ్చేందుకు కేంద్రం కఠిన షరతులు విధించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. తాజాగా 'పన్ను' సవాళ్లు కూడా ఎదురవుతున్నట్లు తెలుస్తోంది.

భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు స్పెక్ట్రమ్ పన్ను విధించే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. ఈ పన్ను విధిస్తే దేశంలో శాట్‌కామ్ వెంచర్‌కు సర్వీస్ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. దేశీయ నెట్‌వర్క్ ప్రొవైడర్లయిన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాకు కొన్నేళ్ల క్రితమే ఈ స్పెక్ట్రమ్ పన్నును రద్దు చేసిన సంగతి తెలిసిందే.

దేశంలో స్టార్‌లింక్ సేవల ద్వారా కంపెనీకి వచ్చే సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం (ఏజీఆర్)పై దాదాపు 3శాతం స్పెక్ట్రమ్ వినియోగ రుసుము



విధించే అంశంపై కేంద్రం యోచిస్తున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. " వేలానికి బదులుగా శాటిలైట్ ఆపరేటర్లకు నేరుగా స్పెక్ట్రమ్‌ను కేటాయిస్తున్నందున.. ఈ వినియోగ ఛార్జీలు వర్తిస్తాయి. అంటే.. టెల్కోలు చెల్లించే 8శాతం లైసెన్సు ఫీజు మాత్రమే కాకుండా.. శాట్‌కామ్ ఆపరేటర్లు స్పెక్ట్రమ్ కోసం అదనపు ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. అది ఏజీఆర్‌పై 3శాతం కంటే ఎక్కువ కూడా ఉండొచ్చు. ఇందుకు సంబంధించిన తుది రేట్లపై చర్చలు జరుగుతున్నాయి" అని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఈ ఛార్జీలు, శాటిలైట్ స్పెక్ట్రమ్ కేటాయింపు కాలవ్యవధి వంటి అంశాలు ట్రాయ్ వద్ద చర్చల దశలో ఉన్నాయి. వీటి అనంతరం స్పెక్ట్రమ్ కేటాయింపు కోసం ట్రాయ్ తన ప్రతిపాదనలను టెలికాం విభాగానికి పంపుతుంది. అక్కడ పరిశీలన తర్వాత డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్‌కు పంపిస్తారు.

# రాజకీయ పార్టీల్లో సర్ భయాలు!



**సర్ ప్రక్రియ పేరు చెబితేనే రాజకీయ పార్టీల్లో గుబులు పుడుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో త్వరలోనే సర్ ప్రక్రియ మొదుల కానుంది. దీంతో ఓటర్ల ఏరివేత చేపడతారు. చనిపోయిన వారి, బోగస్ ఓట్లతో పాటు, డబుల్ ఓట్లు, ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్న ఓట్లను తొలగిస్తారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ సాగింది. ఇప్పుడు ఎపి, తెలంగాణలో సాగనుంది. అయితే సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్, బిఆర్ఎస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు తమ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశాయి. బూత్ లెవల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాయి. దీనినిబట్టి వీరి ఆందోళన ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. నిజంగానే అవసరమే. అర్హులైన వారి ఓట్లను తొలగిస్తే ఆక్షేపించాల్సిందే. అడ్డుకోవాల్సిందే. అలాగే నకిలీ ఓట్లను తొలగించడంలో కూడా రాజకీయ పార్టీలు సహకరించాలి.**

సర్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా సంస్కరించే కార్యక్రమం దేశం నలుమూలలా సంచలనంగా మారిన నేపథ్యంలో ఈ భయాందోళనలు వెన్నాడుతున్నాయి. ఈ కార్యక్రమం ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయా రాష్ట్రాల్లో చేపట్టడం జరిగింది. అయితే జాబితాను సంస్కరించడం ఇదే మొదటిసారి కాదు. 1951 నుంచి 2004 వరకు ఇలాంటి కార్యక్రమం 8 సార్లు జరిగింది. 2004 తర్వాత మళ్లీ ఇప్పుడు అంటే 21 ఏండ్ల తర్వాత ఈసీ ఈ కార్యక్రమం చేపట్టింది. అయితే ఇంతకు మునుపు లేని గందరగోళం, దుమారం ఇప్పుడే ఎందుకనేది ప్రశ్న.సర్ పేరుతో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అందుకే రాజకీయ పార్టీల్లో ఇది భయాందోళన కలిగిస్తుంది. రాజకీయా పార్టీలు కావాలని ఓటర్లను చేర్పిస్తుంటారు. ఇందులో బోగస్ ఓట్లు కూడా ఉంటాయి. ఓటు అనేది రాజ్యాంగం ప్రతి పౌరుడికీ కల్పించిన హక్కు. అది ప్రతి ఒక్కరికి అవసరం. ప్రజాస్వామ్యంలో ఓటర్ గా నమోదు చేసుకోవడం బాధ్యత. ఓటు వేయడం కూడా అంతే బాధ్యతగానే భావించాలి. కానీ రాజకీయ పార్టీలకు తమ బోగస్ ఓట్లు తొలగి పోతాయన్న భయం పట్టుకుంది. బెంగాల్, బాహార్‌లలో చొరబాటుదారులను ఓటర్లు చేర్చారు. అలా లక్షల్లో ఓట్లు చేరిపోయాయి. అందుకే ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా వాటిని తొలగించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో నేతలు లబోదిబోమన్నారు. అర్హులు అనర్హులవటం, లేక ఇప్పుడు అనర్హులు భవిష్యత్తులో అర్హులవ్వటం జరగరాదు.

ఓటరు మరణించినప్పుడు వాటిని తొలగగించాలి. అలాగే అనర్హులు లేదా ఇతర దేశీయులు ఉన్నప్పుడు కూడా వాటిని తొలగించాలి. అందుకే సర్ ప్రక్రియ అదే పనిచేస్తుంది. మరొక కారణం ఒక మనిషి పేరుమీద రెండు ఓట్లు ఉన్నప్పుడు. కూడా తొలగించడం సరైన చర్యనే. ఉమ్మడి ఎపిలో ఆంధ్రావాళ్లవి తెలంగాణలో కూడా ఓట్లు ఉండేవి. రెండు విడతల ఎన్నికలు జరిగినప్పుడు ఇక్కడా, అక్కడా ఓటేసిన సందర్భాలు కోకొల్లలు. ఇలాంటివి సహేతుకమైన కారణాలుగా గుర్తించి తొలగించాల్సి ఉంటుంది. వీటిమీద ఎవరికీ అభ్యంతరం వుండకూడదు. రాజకీయ పార్టీలు ఇలాంటి వారి విషయంలో సమాచారం అందచేయాలి. ఇటీవల ఎన్నికల సంఘం ఒక్క బెంగాల్ లో 90 లక్షల మందిని ఓటరు జాబితా నుంచి తొలగించింది. ఇందులో బంగ్లా నుంచి దొంగచాటుగా వచ్చిన వారే 90శాతం మంది ఉన్నారు. ఒక వ్యక్తికి ఒకటే ఆధార్ కార్డు, ఒకే పాన్‌కార్డు, ఒకే పాస్‌పోర్ట్ ఉంటుంది. వారి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడి, ఒక మనిషికి ఒకే ఓటు ఉండేలా చేయటం సాధ్యం అయ్యేదా అయినా ఎన్నికల సంఘం ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం లేదు. ఓటరు తమ అడ్రస్‌ను మార్చుకునే వెసులబాటు ఉండాలి. ఆధార్, ఫోన్ నంబర్ లింక్ అయితే సమస్య రాదు. తాము జీవించి ఉన్నామని నిరూపించుకునే ఆన్‌లైన్ వెసులు బాటు కల్పించగలిగితే మరీ మంచిది. బ్యాంకు ఖాతా, పాన్‌కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసినట్టు, ఓటరు కార్డు కూడా ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా దొంగ ఓట్లను అరికట్టవచ్చు.

ఎన్నికల్లో బయోమెట్రిక్ ఆధారంగా ఓటు వేసే విధానం తీసుకురాగలిగితే ఇక పంచాయితీయే ఉండదు. ఇలా చేస్తే.. ఓటరు జాబితా వెరిఫికేషన్ పేరుతో ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియ అవసరం రాకపోవచ్చు. ప్రజాస్వామ్య ప్రక్రియను పూర్తిగా పటిష్టం చేయగలుగుతాం. రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి అధునాతన ఆలోచనలకు పూనుకోవాలి. అప్పుడు ప్రక్షాళనతో పిలేకుండా మరణించిన వారి పేర్లను తొలగించటం సులభం కాగలదు. రెండు ఓట్లు కలిగి ఉన్న ఓటర్లు ఒకే ఓటు కలిగి ఉండేలా పక్కాగా ఓటరు కార్డును రూపొందించాలి. ఓటుకు పక్కాగా ఆధ్యార్ తరహాలో నంబర్ కేటాయించాలి. ఓటును తొలగించటం అనే అంశం మీద సరైన ఏకాభిప్రాయం, అవగాహన రాజకీయ పార్టీల్లోనే లేదు. అందువల్ల ముందుగా పక్కాగా ఓటు నమోదు జరగాలి. దానికి పక్కాగా కార్డు ఉండాలి. నంబరుతో కూడిన ఆధార్, పాన్ తరహా కార్డులను జారీచేయాలి. రాజకీయ పార్టీలు ఇందుకు సహకరించాలి. కానీ దొంగఓట్లకు అలవాటు పడ్డ పార్టీలు అందుకు ముందుకు రావడం లేదు. అందుకే సర్ ప్రక్రియ పేరు చెప్పగానే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిస్తున్నారని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

# ఆర్థిక పరిస్థితిపై దిగజారి మాట్లాడవద్దు

## కొత్త సిఎం విజయ్‌కు స్టాలిన్ హెచ్చరిక



**చెన్నై, మే 11 :** తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా టీవీకే చీఫ్ జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేసి 24 గంటలు గడవకముందే ప్రతిపక్షాలు ఆయనపై విమర్శలకు దిగాయి. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే.స్టాలిన్ విజయ్ ప్రసంగాన్ని తప్పుబడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక పనితీరును విమర్శించడంపై సీఎం విజయ్‌ను హెచ్చరించారు స్టాలిన్. అప్పులపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న విజయ్ మాటల్ని తప్పుబట్టిన ఆయన.. అబద్ధపు ప్రచారాలు ఆపాలంటూ చురకలంటించారు. 'ప్రభుత్వం వద్ద డబ్బులేదని వెంటనే చెప్పడం ప్రారంభించవద్దు. డబ్బు ఉంది.. కావాల్సింది దానిని ప్రజలకు ఇవ్వాలనే సంకల్పం, పాలించే సామర్థ్యం. ఐదేళ్లుగా కొవిడ్, వరదల వంటి సంక్షోభాలు సహా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పోరాడుతూనే.. మేం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాం. 'గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పును వదిలేసి ఖజానాను ఖాళీ చేసింది' అనే ఆరోపణను మీ మొదటి ప్రసంగంలోనే ప్రస్తావించారు. నిజానికి రాష్ట్రంలో అప్పు పరిమిత స్థాయిలోనే ఉంది. ఫిబ్రవరి బ్జడెట్‌లోనే మేం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని స్పష్టంగా వివరించాం. ఆ విషయం మీకు తెలియదా? మీకు ఓటు వేసిన ప్రజలను మోసం చేసి.. విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయవద్దు! 'ఆచరణాత్మ కంగా సాధ్యమయ్యే వాగ్దానాలు మాత్రమే ఇస్తాను' అని చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు.. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాలనను ప్రారంభిస్తున్నారు. మాలాగే మీరు కూడా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎలా నెరవేర్చాలనే మెళకువలను త్వరలోనే తప్పకుండా నేర్చుకుంటారని నమ్ముతున్నాను. మీకు ఓటు వేసిన ప్రజలతో పాటు నేనూ అదే ఆశిస్తున్నాను. మీ పాలనలో తమిళనాడు అభివృద్ధి ప్రస్థానం కొనసాగాలని మరోసారి నా శుభాకాంక్షలు!' అని తన సందేశాన్ని ముగించారు స్టాలిన్. కాగా.. కేంద్రంలో డీఎంకేకు చిరకాల మిత్రపక్షమైన కాంగ్రెస్ మద్దతుతో నిన్న(ఆదివారం) టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం విజయ్‌కు ఎక్స్ వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు స్టాలిన్.

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విజయ్ సంతకం చేసిన ప్రకటనలను కూడా ఆయన స్వాగతించారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం వంటివి ప్రధాన ప్రకటనలలో ఉన్నాయి.

# బండి కుమారుడి కేసుపై సీఎం సీరియస్

- విచారణకు డీజీపీని ఆదేశించిన రేవంత్
- సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ ఉత్తర్వులు



**హైదరాబాద్, మే 11 :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం ఆదేశించారు. మే 8న ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేసు వివరాలను సీఎంకు డీజీపీ వివరించారు. ప్రధాన మంత్రి మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని తెలియజేశారు. కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని డీజీపీ ఆనంద్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బండి భగీరథ్‌పై ఈనెల 8న పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓ ఫిర్యాదు వచ్చింది. తనను భగీరథ్ వేధిస్తున్నారని, పోక్సో కింద కేసు నమోదు చేయాలని ఓ మైనర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇప్పటి వరకు భగీరథ్‌పై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయనట్లు తెలుస్తోంది. ఈ అంశం తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రి కుమారుడిని ప్రభుత్వమే కాపాడుతోందంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడి కేసులో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ కేసును సమగ్రంగా విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు ప్రస్తుతం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసు సున్నితమైనది కావడంతో దర్యాప్తును మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. బాధితురాలు బాలిక కావడం, ఈ కేసులో ఉన్న ఆరోపణల తీవ్రత దృష్ట్యా విచారణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సిట్ బృందం ఇప్పటికే కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరించే పనిని ప్రారంభించినట్లు సమాచారం. పోలీసులు బాలిక స్టేట్మెంట్‌ను చట్టపరమైన నిబంధనల ప్రకారం రికార్డ్ చేశారు. ఈ ప్రకటన ఆధారంగా మరిన్ని అంశాలను వెలికి తీసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. విచారణలో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా, డిజిటల్ ఆధారాలు కూడా పరిశీలించే అవకాశముంది. ఈ ఘటనపై హైదరాబాద్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై కేసు నమోదు చేశారు. బాలిక ఫిర్యాదు, ప్రాథమిక ఆధారాల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. పోలీసులు పోక్సో చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాలికకు సంబంధించిన కేసు కావడంతో చట్టపరమైన పక్రియలను అత్యంత జాగ్రత్తగా అమలు చేస్తున్నారు.

# సువేందు పీఏ హత్య కేసులో పురోగతి

## పోలీసుల అదుపులో బిహార్, ఉత్తర్ ప్రదేశ్‌లకు చెందిన ముగ్గురు

**కోల్‌కతా, మే 11 :** పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్ హత్య కేసులో పురోగతి సాధించారు పోలీసులు. బిహార్, ఉత్తర్ ప్రదేశ్‌లకు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారణ నిమిత్తం అర్ధరాత్రి వేళ బెంగాల్‌కు తరలించినట్టు సమాచారం. నిందితులలో ఒకరు టోల్ ప్లాజా వద్ద యూపీఐ ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు చేయడంతో దర్యాప్తు అధికారులు వారి కదలికలను గుర్తించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు బిహార్‌లోని బక్సర్‌కు చెందినవారు కాగా, మరొకరు యూపీలోని బల్లియా వాసి. అయితే.. అతను కూడా బక్సర్‌లోనే నివసిస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. కాగా.. బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఈ నెల 6న రాత్రి.. సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్ దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. కోల్‌కతా నుంచి తన స్కార్పియో వాహనంలో వెళుతున్న చంద్రనాథ్‌ను డోరియా రహదారిపై హత్య చేశారు. ఆయన వాహనాన్ని ఓ కారు అకస్మాత్తుగా ఓవర్ టేక్ చేయగా బైక్‌పై ఉన్న నిందితులు కారు ఎడమవైపు నుంచి వచ్చి నేరుగా చంద్రనాథ్‌పై కాల్పులు జరిపడంతో ఆయన మృతిచెందారు. ఈ ఘటనలో రథ్ డ్రైవర్‌కు కూడా బులెట్ తగలడంతో గాయాలయ్యాయి. ఆయన్ను కోల్‌కతా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

# మహబూబ్‌నగర్‌లో స్పోర్ట్స్ బైక్ – కారు ఢీ

## ఐదుగురు మృతి



**మహబూబ్‌నగర్:** రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్‌లో చోటు చేసుకుంది. నగర బైపాస్ రోడ్డులోని పాలకొండ సమీపంలో స్పోర్ట్స్ బైక్, కారు ఒకదానికి మరొకటి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బైక్‌పై ఉన్న ఇద్దరు, కారులోని ముగ్గురు ప్రాణాలు విడిచారు. కారులో మృతిచెందిన వారిని గౌసియా (30), ఆమిర్ (18 నెలలు), ఉజేఫా (8)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉంది.



# జవాబుదారీదనం లేని ప్రధాని ప్రసంగం

- ఇలాంటి వారు దేశాన్ని నడపడం కష్టం
- ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ, మే 11 :** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మోదీ జవాబుదారీతనాన్ని కోల్పోయారని అన్నారు. ప్రజలు ఏం కొనాలో.. ఏం కొనకూడదో చెప్పే పరిస్థితికి మోదీ వచ్చారంటూ మండిపడ్డారు. తెలంగాణ సభలో మోదీ చెప్పినవి ప్రబోధాలు కావని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు అని అన్నారు. రాజీపడిన ప్రధాని మోదీ.. దేశాన్ని నడపడం కష్టమన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో సోమవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ప్రతిసారీ బాధ్యతను ప్రజలపైనే నెట్టేస్తున్నారని, ఆయన మాత్రం జవాబుదారీ తనం నుంచి తప్పించుకు తిరుగు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, యూరియా ధరలు అమాంతం పెరిగాయని తెలిపారు. రెండు నెలల నుంచి ప్రజలపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, యుద్ధం కారణంగా వచ్చే నష్టాన్ని కేంద్రమే భరిస్తోందని వెల్లడించారు. క్లిష్ట సమయంలో దేశ ప్రజలు పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియోగించాలని కోరారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని.. వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్‌లు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణాను వినియోగించాలన్నారు. ఇవన్నీ కూడా ప్రజలను అప్రమత్తం చేసేవిగా లేవని రాహుల్ అన్నారు. కేవలం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమని అన్నారు.

# పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు

## తొలి మూడు ఫలితాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రశంస

## ఒక్కొక్కరికి 5వేల చొప్పన నగదు అందించిన గద్దె దంపతులు

**విజయవాడ, మే 11 :** పదో తరగతిలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అనురాధ దంపతులు సత్కరించారు. నలభై మంది విద్యార్థులను సత్కరించి, ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున రెండు లక్షల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తు, సంపద యువతే అని కూటమి ప్రభుత్వం బలంగా నమ్ముతోందన్నారు. మంత్రి లోకేశ్ తన విద్య అనుభవాన్ని ఉపయోగించి 100 రోజుల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులతో విజయం సాధించారని కొనియాడారు. రౌడీయిజం, మాఫియా, హింస ఉన్న ప్రాంతాలు, దేశాలు సర్వనాశనం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రప్పా రప్పా అంటూ యువత జీవితాలని నాశనం చేసే పార్టీకి శాశ్వతంగా చరమగీతం పాడాలన్నారు. అటువంటి వాతావరణానికి దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని గమనించిన ప్రజలు, తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటూ కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీని అందించారన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం అనేది కేవలం వ్యక్తి కోసం కాదని.. అది రాబోయే తరాల పిల్లల భవిష్యత్తు కోసమని అందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గద్దె రామ్మోహన్ స్పష్టం చేశారు. అమరావతి నగరం ఆంధ్ర రాష్ట్రం మొత్తానికి ఉపాధి కల్పించే నగరంగా మారబోతోందన్నారు. కూటమి ప్రభుత్వం తన అజెండాలో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పనను లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇప్పటికే అనేకమందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. రాజకీయ సిఫార్సులు, లంచాలకు తావులేకుండా, ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ ఆధారంగానే టీచర్లను ఎంపిక చేస్తున్నారని తెలిపారు. బదిలీల విషయంలో కూడా ఇదే విధమైన పారదర్శక విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువును ఎక్కడా ఆపవద్దని... ఫీజుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెల్లడించారు. మరికొంతమందికి స్ఫూర్తిని కలిగిస్తూ దాదాపుగా 40 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే గ్దదె రామ్మోహన్ సత్కారం చేశారని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గ్దదె అనురాధ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన ప్రతి ఒక్కరితో పాటు, ఉపాధ్యాయుల ను సన్మానించారన్నారు. విద్యకు ఉన్న ప్రాధాన్యం సీఎంకు తెలుసు కాబట్టే డీఎస్సీలో మొట్టమొదటగా 16 వేల మంది టీచర్లను అపాయింట్ చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంతకం డీఎస్సీ మీదనే చేశారన్నారు. విద్యలో ఎన్నో సంస్కరణలను మంత్రి లోకేశ్ తీసుకొచ్చారన్నారు. మరికొంత మంది విద్యార్థులకు, ఎంతో మంది తల్లిదండ్రులకు స్ఫూర్తిని కలిగించే కార్యక్రమం ఇది అని చెప్పుకొచ్చారు. సమిష్టి కృషి, చంద్రబాబు ముందడుగు, లోకేశ్ సంస్కరణలు, ఉపాధ్యాయులు దాన్ని అనుసరించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు.

# విదేశీ మారకద్రవ్యం సంపాదించాలి

### మోదీ సందేశానికి మద్దతుగా కేంద్రమంత్రులు



విదేశీమారక ద్రవ్యాన్ని హరించే ఖర్చులను తగ్గించుకోవాలని ప్రజలు, పరిశ్రమ వర్గాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కోరారు. అంతర్జాతీయంగా తీవ్ర అస్థిర పరిస్థితులను నెలకొన్న సమయంలో దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఒక స్పష్టమైన సందేశం ఇచ్చారన్నారు. సోమవారం సీఐఐ వార్షిక వాణిజ్య సదస్సులో మంత్రి మాట్లాడారు. "పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. శాంతి ఒప్పందం ఎప్పుడు కుదు-రుతుందో తెలియదు. ఈ నేపథ్యంలో ప్రజలు విదేశీ మారకద్రవ్యాన్ని హరించే ప్రతి ఖర్చునూ తగ్గించుకోవడం ముఖ్యం. విదేశీ మారక ద్రవ్యాన్ని పరిరక్షించుకోవడానికి మన ప్రయత్నం చేద్దాం. దానిని కాపాడుకోవడానికి మాత్రమే పరిమితం కావొద్దు. ఎక్కువ సంపాదించాలి. ఈ రెండు పనులు సమాంతరంగా జరగాలి" అని వైష్ణవ్ పేర్కొన్నారు. అలాగే, మరో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా ఇదే విధంగా స్పందించారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మోదీ ఆ పిలుపు ఇచ్చారన్నారు. ప్రయాణాల్లో భాగంగా ప్రజారవాణాను వినియోగించాలని, ఒక్కొక్కరు ఒక్కో వాహనంలో ప్రయాణించడాన్ని నివారించాలని సూచించారు.







## భారీ నష్టాల్లో సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. శాంతి ఒప్పందానికి ఇరాన్ ప్రతిపాదనలను ట్రంప్ తిరస్కరించడం, చమురు ధరలు మళ్లీ పెరగడం వంటి కారణాలు ప్రపంచ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. దీనికితోడు ప్రధాని మోదీ ప్రకటించిన కొన్ని పొదుపు చర్యలు మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. దీంతో సూచీలు వరుసగా మూడో ట్రేడింగ్ సెషన్‌లోనూ నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 23,850 దిగువన ముగిసింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.467 లక్షకు కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 76,638.09 (క్రితం ముగింపు 77,328.19) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 75,957.40 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1312.91 పాయింట్ల నష్టంతో 76,015.28 వద్ద ముగిసింది. నిఫ్టీ 360.30 పాయింట్ల నష్టంతో 23,815.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.34గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, ఇండిగో, ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, అదానీ పోర్ట్స్, కోటక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 103 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4666 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### కారణాలు ఇవీ..

- అమెరికాతో ఇరాన్ చెలగాటం ఆడుతోందని, ఇరాన్ ప్రతిపాదనలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదంటూ ఆ దేశ శాంతి ప్రతిపాదనలను ట్రంప్ తోసిపుచ్చారు. అమెరికా అసాధ్యమైన డిమాండ్లు చేస్తోందని ఆరోపిస్తూ.. అగ్రరాజ్య ప్లాన్‌ను ఇరాన్ తిరస్కరించింది. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు విఫలమవ్వడం, పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు పెరుగతాయన్న ఆందోళనలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.
- పెట్రోల్, డీజిల్, గ్యాస్ వాడకాన్ని తగ్గించాలని, ఏడాది పాటు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలంటూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మార్కెట్‌పై ప్రభావం చూపింది. ఆర్థిక వృద్ధిని, కార్పొరేట్ ఆదాయాలను దెబ్బతీస్తుందని నిపుణులు భావిస్తున్నారు.
- అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 105 డాలర్లకు చేరడం ప్రభావం చూపింది. దిగుమతులపై ఆధారపడే మన దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రతికూల అంశం కావడం గమనార్హం.
- డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 95 డాలర్ల స్థాయికి పడిపోయింది. దీనికితోడు విదేశీ పెట్టుబడులు తరలిపోవడమూ ప్రభావం చూపింది.



## బంగారం కొనొద్దన్న మోదీ..

### పసిడి షేర్లు భారీగా పతనం

ప్రస్తుతం ప్రపంచ దేశాల్లో అస్థిరత నేపథ్యంలో బంగారం ధరలు పెరుగుతున్నాయని.. ఏడాది పాటు కొనుగోళ్లను నిలిపివేద్దామని ప్రధాని మోదీ ఆదివారం దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. పసిడి దిగుమతులు తగ్గితే.. విదేశీ మారక ద్రవ్యం పెరుగుతుందన్నారు. దీంతో సోమవారం ఉదయం ట్రేడింగ్‌లో గోల్డ్ స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. టైటాన్ కంపెనీ షేర్ 6 శాతానికి పైగా పడిపోయి రూ.4,230కి చేరింది. ఇది మునుపటి ముగింపు ధర కంటే రూ.283.40 తక్కువ కావడం గమనార్హం. దీంతోపాటు కల్యాణ్ జ్యువెలర్స్, సెంకో గోల్డ్ వంటి స్టాక్‌లు భారీగా పడిపోయాయి. మోదీ ప్రకటనపై దేశంలోని బంగారు వ్యాపారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయంపై ఆయనతో చర్చించడానికి మే 12న ప్రధానమంత్రి కార్యాలయానికి వెళ్లనున్నట్లు జ్యువెలరీ అసోసియేషన్ వెల్లడించింది.

### బంగారం బిల్లే 72 బిలియన్ డాలర్లు..

ప్రపంచంలోనే బంగారాన్ని అత్యధికంగా వినియోగించే దేశాల్లో భారత్ ఒకటి. ప్రతి ఏడాది సుమారు 700–800 టన్నుల పుత్తడిని ప్రజలు కొనుగోలు చేస్తుంటారు. కానీ దేశీయంగా కేవలం 1–2 టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ బంగారు దిగుమతులు రికార్డు స్థాయిలో 72 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరిగిన వస్తువుల ధరలు, అంతర్జాతీయ సరఫరా గొలుసులలో అనిశ్చితి వల్ల భారత్ తన విదేశీ మారక నిల్వలపై ఒత్తిళ్లను ఎదుర్కొంటోంది. దీంతో ఇటీవల భారతదేశ విదేశీ మారక నిల్వలు 7.794 బిలియన్ డాలర్లు తగ్గి 690.693 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఆ ప్రభావం దేశ ఆర్థికవ్యవస్థపై పడే అవకాశం ఉంది.

### మోదీ ఏమన్నారంటే..

ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భాజపా బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. ఏడాది పాటు పండుగలు, శుభకార్యాలకు బంగారం కొనుగోళ్లను తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే విదేశీ పర్యటనలు, డెస్టినేషన్ మ్యారేజ్‌లు తగ్గించుకోవాలన్నారు. నిత్యావసరాల్లో స్వదేశీ వస్తువులే ఎక్కువగా వాడాలని.. వీలైనంతవరకు చమురు వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు.

# చెలరేగిన అక్షర్, మిల్లర్

### దిల్లీ క్యాపిటల్స్ విజయం
### కింగ్స్‌కు వరుసగా నాలుగో ఓటమి





**ధర్మశాల:** దిల్లీ క్యాపిటల్స్ అదరగొట్టింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో పంజాబ్‌పై విజయం సాధించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (59 నాటౌట్; 36 బంతుల్లో 5x4, 3x6), ప్రియాంశ్ ఆర్య (56; 33 బంతుల్లో 2x4, 6x6) మెరవడంతో మొదట పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. అక్షర్ పటేల్ (56; 30 బంతుల్లో 8x4, 2x6), మిల్లర్ (51; 28 బంతుల్లో 3x4, 4x6) చెలరేగడంతో లక్ష్యాన్ని దిల్లీ 19 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 11 మ్యాచ్‌ల్లో పంజాబ్‌కు ఇది నాలుగో ఓటమి. ఛేదనలో దిల్లీ తడబడింది. ఆరంభం పేలవం. 33కే మూడు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడింది. రెండో ఓవర్లోనే అభిషేక్ పోరెల్ (5)ను ఔట్ చేసి దిల్లీ పతనాన్ని యశ్ ఆరంభించగా.. అర్ష్‌దీప్ వరుస ఓవర్లలో మరో ఓపెనర్ రాహుల్ (9), సాహిల్ పరాఖ్ (13)ను వెనక్కి పంపి ఆ జట్టును దెబ్బతీశాడు. ఆ దశలో స్టబ్స్ (12; 17 బంతుల్లో 1x4)తో కలిసి అక్షర్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. చకచకా బౌండరీలు బాదుతూ స్కోరు బోర్డును నడిపించాడు. స్టబ్స్ మాత్రం షాట్లు కొట్టేందుకు ఇబ్బందిపడ్డాడు. పరుగుల కోసం చెమటోడ్చాడు. చివరికి జోరందుకోకుండానే రనౌటయ్యాడు. సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతూ పోయింది. ఆఖరి 10 ఓవర్లలో దిల్లీ 124 పరుగులు చేయాల్సిన పరిస్థితి. అవసరానికి తగ్గట్లు మిల్లర్ కూడా చెలరేగకపోయినా.. అక్షర్ ధనాధన్ బ్యాటింగ్‌ను కొనసాగించాడు. ద్వార్షుయిస్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన అతడు.. స్టాయినిస్ ఓవర్లో వరుసగా 4, 4, 4 బాదేశాడు. కానీ అక్షర్ అదే ఊపులో ఆడబోయి క్యాచ్ ఔటయ్యాడు. ఆ తర్వాత జోరందుకున్న మిల్లర్ ఓ సిక్స్, ఫోర్.. అశుతోష్ ఓ ఫోర్ బాదడంతో యాన్సెన్ 15 పరుగులు సమర్పించుకున్నాడు. ఆఖరి నాలుగు ఓవర్లలో దిల్లీకి 53 పరుగులు అవసరం కాగా.. ద్వార్షుయిస్ బౌలింగ్‌లో మిల్లర్ వరుసగా రెండు సిక్స్‌లు బాది మ్యాచ్‌ను రసవత్తరంగా మార్చేశాడు. తర్వాతి బంతికే అతడు ఔటైనా.. పంజాబ్ పైచేయి సాధించలేకపోయింది. అశుతోష్ (24; 10 బంతుల్లో 2x4, 2x6), మాధవ్ తివారి (18 నాటౌట్; 8 బంతుల్లో 2x4, 1x6) జోరుతో 19 ఓవర్లకే దిల్లీ విజయాన్నందుకుంది. 18వ ఓవర్లో స్టాయినిస్ 19 పరుగులివ్వడం పంజాబ్‌ను దెబ్బతీసింది. ఆఖరి రెండు ఓవర్లలో దిల్లీకి 17 పరుగులు అవసరమయ్యాయి. అయితే 19వ ఓవర్లో తొలి నాలుగు బంతుల్లోనే ఠాకూర్ 11 పరుగులిచ్చాడు. అయిదో బంతికి అశుతోష్ వెనుదిరిగినా.. ఆరో బంతి నోబాల్ కావడం, దాన్ని ఆకిబ్ (10 నాటౌట్) ఫోర్ కొట్టడంతో స్కోర్లు సమమయ్యాయి. ఆ వెంటనే ఆకిబ్ సిక్స్ కొట్టి పని పూర్తి చేశాడు.





## ఫ్రాంచైజీ ఓనర్లకు బీసీసీఐ హెచ్చరిక

ఐపీఎల్‌లో పాల్గొనే ఫ్రాంఛైజీలకు జారీ చేసిన మార్గదర్శకాలను పదేపదే ఉల్లంఘించడాన్ని బీసీసీఐ తీవ్రంగా పరిగణించింది. రూల్స్ ప్రకారం జట్ల యజమానులు మ్యాచ్‌ల సమయంలో డగౌట్‌కు దూరంగా ఉండాలి. అలాగే ఆటగాళ్లు లేదా జట్టు సిబ్బందితో మాటల ద్వారా గానీ, చేతల ద్వారా గానీ ఎలాంటి సంప్రదింపులు జరపకూడదు. అయితే, కొందరు యజమానులు పలు సందర్భాల్లో ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు రావడంపై బీసీసీఐ అసహనం వ్యక్తం చేసింది. ఇకపై ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. "అత్యంత ఆందోళన కలిగించే అంశాలలో జట్టు యజమానుల ప్రవర్తన ఒకటి. వారు నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా సహకారం కూడా అందించడం లేదు. దీనికి సాక్ష్యంగా డగౌట్ సమీపంలో వారు ఉన్న ఫొటోలు ఉన్నాయి. కొందరైతే తమ ఫోన్లను మైదానంలోకి కూడా తీసుకువెళ్తున్నారు. వారిని హెచ్చరించినప్పటికీ దానివల్ల ఎటువంటి ప్రయోజనం లేకపోయింది" అని ఒక అధికారి పేర్కొన్నారు. ఈ సీజన్‌లో కొన్ని అవాంఛనీయ ఘటనలు, ప్రోటోకాల్ ఉల్లంఘనలు బోర్డు అవినీతి నిరోధక విభాగం (ఏసీయూ) దృష్టికి వచ్చాయి. దీంతో అప్రమత్తమైన బీసీసీఐ కొన్ని నిబంధనలను రూపొందించి వెంటనే అమల్లోకి తెచ్చింది. ఆటగాళు, సహాయక సిబ్బంది, జట్టు అధికారుల హోటల్ గదుల్లోకి అనధికార వ్యక్తులను నిషేధించింది. ఇక మీదట ఏ అతిథి అయినా ఆటగాళ్ల గదుల్లోకి వెళ్లాలంటే జట్టు మేనేజర్ నుంచి కచ్చితమైన లిఖితపూర్వక అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు 10 ఫ్రాంఛైజీల సీఈఓలకు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా లేఖలు రాశాడు.

## సరైన సమయం వస్తే ఎవరూ ఆపలేరు

### : భువీ ప్రదర్శనపై అశ్విన్



చాలాకాలంగా అన్ని ఫార్మాట్లలో టీమ్ఇండియాకు దూరంగా ఉన్న పేసర్ భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్ 2026లో అదరగొడుతున్నాడు. ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహిస్తున్న భువీ.. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడి 21 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. పవర్ ప్లేలో, డెత్ ఓవర్లలో కీలకమైన వికెట్లు తీస్తూ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాడు. ముంబయి ఇండియన్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఈ వెటరన్ పేసర్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఆర్సీబీ ఛేజింగ్‌లో కీలకమైన చివరి ఓవర్లో ఒక సిక్స్ కూడా కొట్టి జట్టు విజయ సమీకరణాన్ని తేలిక చేశాడు. ఈ క్రమంలో భువీని తిరిగి భారత జట్టులోకి తీసుకోవాలని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, మాజీ చీఫ్ సెలక్టర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. "ఇది భువనేశ్వర్ కుమార్ రోజు. ఇది అతని టోర్నమెంట్. మీకు సరైన సమయం వస్తే మిమ్మల్ని ఎవరూ ఆపలేరు. ముంబయితో మ్యాచ్‌లో భువనేశ్వర్ నాలుగు వికెట్లు పడగొట్టి.. ఓ సిక్స్ కూడా బాదాడు. భువీ చాలా మంచివాడు. నిరాడంబరమైన వ్యక్తి. అతను రాణిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి చాలా కష్టపడ్డాడు. అందుబాటులో ఉన్న ప్రతిసారీ దేశవాళీ క్రికెట్‌లో టీ20 మ్యాచ్‌లు ఆడాడు. "ముంబయితో మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. పాత భువీని తలపించే ప్రదర్శన అది. అతను రెండో ఓవర్‌లోనే మ్యాచ్‌ను ముగించేశాడు. మొదటి ఓవర్‌లో రికెల్టన్‌ను ఔట్ చేశాడు. తన రెండో ఓవర్‌లో నకుల్ బాల్‌తో రోహిత్ శర్మను పెవిలియన్‌కు పంపాడు. తర్వాత ఒక అద్భుతమైన బంతితో సూర్యకుమార్ యాదవ్‌ను డకౌట్ చేశాడు. ఆ దెబ్బతో మ్యాచ్ అక్కడే ముగిసిపోయింది. భువీని తిరిగి భారత జట్టులోకి తీసుకురండి" అని క్రిస్ శ్రీకాంత్ పేర్కొన్నారు. 36 ఏళ్ల భువనేశ్వర్ భారత్ తరఫున చివరగా 2022లో ఆడాడు.



# సోషల్ మీడియాలో తమిళ తంబీలతో తగ్గేదేలే

ఇప్పుడు ఎక్కడ చూసినా పాన్ ఇండియా సినిమాలే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్టార్ హీరోలంతా పాన్ ఇండియా సినిమాలే చేస్తున్నారు. కానీ ఒకప్పుడు ఎక్కడ ఏ సినిమా హిట్ అయినా వెంటనే హక్కులు కొనుక్కొని వేరే ఇండస్ట్రీ వాళ్లు రీమేక్ చేసేవారు. అలా కోలీవుడ్-టాలీవుడ్ మధ్య ఎన్నో సినిమాలు రీమేక్ అయ్యాయి. అయితే అప్పటి సినిమాలపై సోషల్ మీడియాలో అప్పుడప్పుడూ ఫ్యాన్ వార్ జరుగుతూ ఉంటుంది. తాజాగా వెంకటేష్ 'ఆడవారి మటలకి అర్థాలే వేరులే' చిత్రంపై కోలీవుడ్ ఫ్యాన్స్ ట్రోల్స్ చేస్తున్నారు.

ఫ్యామిలీ ఆడియన్స్‌లో విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న హీరో వెంకటేష్. అప్పుడెప్పుడో వచ్చిన 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియూరాలు' నుంచి ఇటీవల వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం వరకూ ఆయన చేసిన ఫ్యామిలీ సినిమాల లిస్ట్ చాలా పెద్దది. అయితే ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్‌లో ఆయన చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించింది. ముఖ్యంగా సెంటిమెంట్ పండించడంలో వెంకటేష్ దిట్ట అన్న విషయం తెలిసిందే.

అసలు 'రాజా' సినిమా క్లైమాక్స్‌ని ఎన్ని సార్లు చూసినా ఎమోషనల్ కాకుండా ఉండలేం. అంతలా తన నటనతో కట్టిపడేశారు వెంకీ. అలానే వెంకటేష్ కెరీర్‌లో 'ఆడవారి మాటలకి అర్థాలే వేరులే' చిత్రానికి కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. సెల్వ రాఘవన్ తెరకెక్కించిన ఈ చిత్రంలో వెంకీ సరసన త్రిష నటించింది. అప్పట్లో ఈ సినిమా సూపర్ హిట్ అయింది. ఈ చిత్రంలో పాటలు, వెంకటేష్ కామెడీ, అలానే సెంటిమెంట్ సీన్లలో నటన ఎవర్‌గ్రీన్ అనేలా ఉంటాయి.

అయితే 2007లో రిలీజైన ఈ చిత్రాన్ని ఏడాది తర్వాత ధనుష్ తమిళ్‌లో రీమేక్ చేశారు. 'యారాడి నీ మోహిని' పేరుతో వచ్చిన ఈ రీమేక్‌లో నయనతార హీరోయిన్‌గా నటించింది. అక్కడ కూడా ఈ సినిమా సూపర్ హిట్ అయింది. అయితే సోషల్ మీడియాలో తాజాగా కొంతమంది ధనుష్ ఫ్యాన్స్ యారాడి నీ మోహిని సినిమాలో ఎమోషనల్ సీన్లు షేర్ చేస్తూ 'ఒరిజినల్ కంటే బెటర్‌గా ఉంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. అంటే వెంకటేష్ కంటే ధనుష్ బాగా చేశాడని పోస్టులు పెడుతున్నారు.

ఇక ఈ పోస్టులు చూసిన వెంకీ ఫ్యాన్స్, టాలీవుడ్ ఆడియన్స్ ఘాటుగా బదులిస్తున్నారు. ధనుష్ గొప్ప నటుడే కానీ ఎమోషనల్ సీన్ల విషయానికొస్తే వెంకీ దరిదాపుల్లో కూడా ఏ హీరో నిలబడలేడంటూ పోస్టులు పెడుతున్నారు. ఇలా టాలీవుడ్ అంతా వెంకటేష్ వైపు నిల్చుంటే ధనుష్ ఫ్యాన్స్ వాళ్లతో ట్విట్టర్‌లో చిన్న సైజు యుద్ధమే చేస్తున్నారు. ధనుష్ అసురన్ సినిమాని వెంకటేష్ నారప్పగా రీమేక్ చేసి చెడగొట్టారంటూ పోస్టులు పెడుతున్నారు. మరోవైపు సూర్య చేసిన 'కాక కాక' చిత్రాన్ని ఘర్షణగా తీసి పాడు చేశారంటూ ఇష్టమొచ్చినట్లు పోస్టులు చేస్తున్నారు. ఇక వీటికి వెంకీ ఫ్యాన్స్ దీటుగా బదులిస్తున్నారు. నారప్పలో యాక్టింగ్ పరంగా వెంకీ సూపర్‌గా చేశారని.. అలానే కాక కాకలో సూర్య కంటే ఆ పాత్ర ఘర్షణలో వెంకీకే సూట్ అయిందంటూ పోస్టులు చేస్తున్నారు. ఇలా ధనుష్ వెంకీగా మొదలైన ఈ వివాదం.. కోలీవుడ్ టాలీవుడ్‌గా నడుస్తోంది. తమిళ తంబీలకి తగ్గేదేలే అంటూ రిప్లయ్ ఇస్తున్నారు మన ఆడియన్స్.

# ఇష్టమైన హీరోయిన్ ఎవరు..

బాలకృష్ణకి పద్మభూషణ్ అవార్డు రావడంపై ఆయన ఫ్యాన్స్ చాలా ఆనందపడ్డారు. ఇప్పటికే రాజకీయ, సినీ ప్రముఖులు చాలా మంది ఆయనకి శుభాకాంక్షలు కూడా చెప్పారు. ఇక బాలకృష్ణకి అవార్డు రావడంతో ఆయన చెల్లెలు నారా భువనేశ్వరి హైదరాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో తాజాగా ఓ పార్టీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాలయ్యని కూర్చోబెట్టి సరదాగా కొన్ని ప్రశ్నలు అడిగి ఆటపట్టించారు పురంధేశ్వరి, భువనేశ్వరి. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా పాల్గొన్నారు. అలానే మ్యూజిక్ డైరెక్టర్ తమన్, డైరెక్టర్లు అనిల్ రావిపూడి, మలినేని గోపీచంద్ కూడా ఈ పార్టీలో కనిపించారు. ఇక మీరు ఇప్పటివరకూ యాక్ట్ చేసిన హీరోయిన్లలో మీకు బాగా నచ్చిన ఒకరి పేరు చెప్పండి అంటూ భువనేశ్వరి అడిగారు. దీనికి బాలయ్య ఏం చెప్పారంటే?


ఈ ప్రశ్నకి సమాధానం చెప్పేందుకు బాలయ్య కాస్త ఇబ్బంది పడ్డారు. ఎవరి పేరు చెప్పినా వాళ్లతో మళ్లీ ఎఫైర్లు ఉన్నాయని అంటారు.. ఎందుకొచ్చింది అంటూ దాటవేశారు బాలయ్య. అయినా సరే నేనేం అనుకోను.. అర్థం చేసుకుంటాను ఒక్క పేరు మాత్రం





చెప్పు అంటూ అన్నయ్యని మళ్లీ ఇరికించారు భువనేశ్వరి. ఇంతలో ఎవరో కింద నుంచి 'వసు' (బాలయ్య భార్య) అంటూ అరిచారు. దీనికి అందరూ నవ్వుతుంటే వాళ్లు చెప్పినంత మాత్రాన వసుంధర పేరు చెప్తానా.. నువ్వు సినిమాలో అనలేదు కదా అయినా ఈ ప్రపంచమే ఒక వేదిక.. అందులో అందరం పాత్రధారులే.. కనుక వసుంధర కూడా నటే." అంటూ బాలకృష్ణ అన్నారు. అయినా కూడా వదలకపోయేసరికి చివరికి తన మనసులో మాట చెప్పారు బాలయ్య. తనకి బాగా ఇష్టమైన హీరోయిన్ విజయశాంతి అంటూ బదులిచ్చారు. అలానే ఇంకో ఇద్దరి పేర్లు కూడా చెప్పాలంటూ అడగ్గా రమ్యకృష్ణ, సిమ్రాన్ అంటూ చెప్పారు బాలయ్య. నిజానికి విజయశాంతి-బాలయ్య కాంబో అప్పట్లో ఓ ఊపు ఊపేసింది. విజయశాంతి-బాలయ్య మధ్య అప్పట్లో రూమర్స్ కూడా గట్టిగానే వచ్చాయి. వీరిద్దరూ కలిసి దాదాపు 17 సినిమాలు చేశారు. కథానాయకుడు, పట్టాభిషేకం, ముద్దుల క్రిష్ణయ్య, దేశోద్ధారకుడు, అపూర్వ సహోదరులు, భార్గవ రాముడు, మువ్వగోపాలుడు, భానుమతి గారి మొగుడు, భలే దొంగ, ముద్దుల మావయ్య.. ఇలా వీళ్ల కాంబోలో వచ్చిన చిత్రాల్లో దాదాపు 90 శాతం సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. టాలీవుడ్‌లోని బ్లాక్ బస్టర్ కాంబోల్లో బాలయ్య-విజయశాంతి జోడీ కూడా ఒకటి.

# 'పుష్ప 2' రీలోడెడ్ వెర్షన్ చూసి ఏడ్చేసిన అల్లు శిరీష్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన సినిమా 'పుష్ప 2: ది రూల్'. మూడేళ్ళ క్రితం వచ్చిన 'పుష్ప: ది రైజ్' చిత్రానికి సీక్వెల్ ఇది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎన్నో రికార్డులు బ్రేక్ చేసింది.. కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. ఇటీవలే రీలోడెడ్ వెర్షన్ ను ఓటీటీలో రిలీజ్ చేయగా.. ఆడియన్స్ నుంచి అనూహ్య స్పందన లభించింది. అయితే ఈ వెర్షన్ చూసి ఏడ్చేశానని హీరో అల్లు శిరీష్ తెలిపారు.

గతేడాది డిసెంబర్ ఫస్ట్ వీక్ లో 'పుష్ప 2: ది రూల్' సినిమా థియేటర్లలో విడుదలైంది. దీనికి అదనంగా మరో 20 నిమిషాలు ఫుటేజీని జోడించి, సంక్రాంతి తర్వాత రీలోడెడ్ వెర్షన్ ను రిలీజ్ చేసారు. ఈ క్రమంలో మరో 4 నిమిషాలు యాడ్ చేసి నెట్ ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా ఈ మధ్యనే స్ట్రీమింగ్ చేసారు. బన్నీ సోదరుడు అల్లు శిరీష్ తాజాగా ఓటీటీలో ఈ సినిమా చూసి, ఇన్స్టాగ్రామ్ లో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. థియేట్రికల్ వెర్షన్ లో మిస్సయిన లింక్స్ అన్నిటినీ కవర్ చేసారని అన్నారు.

'పుష్ప 2' క్లైమాక్స్ లో పుష్పరాజ్ తన ఇద్దరు స్టెప్ బ్రదర్స్ ని పట్టుకొని ఏడుస్తున్న సన్నివేశాన్ని ఫోటో తీసి అల్లు శిరీష్ ఇన్స్టా స్టోరీలో పంచుకున్నారు. "రీలోడెడ్ వెర్షన్ చాలా హై ఇచ్చింది. సినిమా చివరి వరకూ కన్నీళ్లు వచ్చాయి. థియేట్రికల్ వెర్షన్ లో మిస్ అయిన లింక్స్ అన్నీ ఇక్కడ కవర్ చేయబడ్డాయి" అని పోస్ట్ లో రాసుకొచ్చారు. ఇది ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 'పుష్ప 2' చిత్రం ముందుగా 3 గంటల 20 నిమిషాల నిడివితో థియేటర్లలోకి వచ్చింది. ఫైనల్ గా ఓటీటీలోకి వచ్చేసరికి ఈ సినిమా రన్ టైం 3 గంటల 40 నిమిషాలు అయింది. ఇటీవల కాలంలో ఇదే అతి పెద్ద తెలుగు సినిమా. 1977లో వచ్చిన 'దాన వీర సూర కర్ణ' చిత్రం ఇప్పటి వరకూ 3 గంటల 46 నిమిషాలతో లాంగెస్ట్ తెలుగు మూవీగా చరిత్రకెక్కింది. ఇప్పుడు 'పుష్ప 2: ది రూల్' రీలోడెడ్ వెర్షన్ రెండో స్థానంలో నిలిచింది. లవకుశ, సువర్ణ సుందరి, పాండవ వనవాసం, పాతాళ భైరవి లాంటి అలనాటి క్లాసిక్ మూవీస్ రన్ కూడా 'పుష్ప 2' కంటే తక్కువే ఉండటం గమనార్హం.

'పుష్ప 2' సినిమాలో అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. ఫహాద్ ఫాజిల్, జగపతిబాబు, రావు రమేష్, సునీల్, అనసూయ భరద్వాజ్, జగదీష్, అజయ్, బ్రహ్మాజీ, ఆడుకాలం నరేన్, జగదీశ్, మైమ్ గోపి, శ్రీతేజ్, తారక్ పొన్నప్ప తదితరులు కీలక పాత్రలు పోషించారు. శ్రీలీల స్పెషల్ సాంగ్ లో ఆడిపాడింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి క్యూబా సినిమాటోగ్రఫీ నిర్వహించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్ భారీ బడ్జెట్ తో నిర్మించారు. బాక్సాఫీస్ దగ్గర రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది.

# టైటిల్ మార్చేసి రిలీజ్ చేస్తున్న సిద్ధూ జొన్నలగడ్డ

టాలీవుడ్ లో క్యారక్టర్ ఆర్టిస్టుగా కెరీర్ ప్రారంభించి, హీరోగా నిలదొక్కున్న వారిలో సిద్ధూ జొన్నలగడ్డ ఒకరు. 'గుంటూరు టాకీస్' సినిమాతో జనాల దృష్టిలో పడిన సిద్ధూ.. ఆ తర్వాత సురేశ్ ప్రొడక్షన్స్ లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' అనే మూవీ చేసాడు. డైరెక్ట్ ఓటీటీలో విడుదలైన ఈ సినిమా యూత్ ఆడియన్స్ కి బాగా నచ్చేసింది. అయితే ఓటీటీలో వచ్చిన ఐదేళ్లకు ఇప్పుడు ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురావడానికి నిర్మాత రానా దగ్గుబాటి ప్లాన్ చేసారు.

'డీజే టిల్లు' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో క్రేజీ హీరోగా మారిపోయాడు సిద్ధూ జొన్నలగడ్డ. 'టిల్లు స్క్వేర్' చిత్రంతో 100 కోట్ల మైల్ స్టోన్ క్లబ్ లో చేరిపోయాడు. ప్రస్తుతం పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ లో నటిస్తున్నారు. అయితే కెరీర్ స్టార్టింగ్ లో అతను హీరోగా నటించిన చిత్రాల్లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' ఒకటి. దగ్గుబాటి రానా సమర్పణలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్.. 2020 కోవిడ్ పాండమిక్ టైంలో డైరెక్ట్ ఓటీటీలో రిలీజయింది. అయితే దాదాపు ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఈ చిత్రాన్ని టైటిల్ చేంజ్ చేసి థియేటర్లలో విడుదల చేయబోతున్నారు.

'క్షణం' ఫేమ్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' సినిమా తెరకెక్కింది. ఇందులో సిద్ధూ జొన్నలగడ్డ సరసన శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి వంటి ముగ్గురు అందాల భామలు హీరోయిన్లుగా నటించారు. సురేష్ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. థియేటర్లలో రిలీజ్ చెయ్యాలనే ఉద్దేశ్యంతోనే ఈ సినిమా తీశారు కానీ, కరోనా కారణంగా నేరుగా డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లో విడుదల చేయాల్సి వచ్చింది. నెట్ ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా 2020 జూన్ 25వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయబడింది. ఆ తర్వాత ఆహా ఓటీటీలోకి వచ్చింది. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.



'డీజే టిల్లు'తో సిద్ధూ యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఏర్పడటంతో, ఆడియన్స్ అతని పాత సినిమాలను ఓటీటీలో చూడటం ప్రారంభించారు. వాటిల్లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' మూవీ విపరీతంగా ఆకట్టుకుంది. ఇలాంటి డిఫరెంట్ రోమ్ కామ్ ని బిగ్ స్క్రీన్ మీద ఎక్స్పీరియన్స్ చేయాలని సినీ ప్రియులు తరచుగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లకు సినిమాని థియేట్రికల్ రిలీజ్ కు రెడీ చేసారు. 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే పేరుతో వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. "టైటిల్ ఎందుకు మార్చామో అడగకండి. 'ఇట్స్ కాంప్లికేటెడ్' అంతే! ఊహించని డ్రామాతో ఫైనల్ గా ఈ ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదల అవుతుంది. మీ ప్రియమైన వారిలో ఒకరు లేదా ఇద్దరితో కలిసి సినిమా చూడండి" అని రానా ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా ఓ స్పెషల్ అనౌన్స్ మెంట్ వీడియోని షేర్ చేసారు. రానా, సిద్ధూ జొన్నలగడ్డ, రవికాంత్.. ఫన్నీ సంభాషణతో కూడిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో తనతో మరో సినిమా చేయమని రవికాంత్ అడగ్గా.. రానా దగ్గుబాటి నిర్మాతగా ఉంటే తాను చేయనని సిద్ధూ చెబుతాడు. రానా సినిమాని థియేటర్లలో రిలీజ్ చేయడని, ఇంగ్లీష్ పండుగైన వాలెంటైన్స్ డేకి 'ఇట్స్ కాంప్లికేటెడ్' చిత్రాన్ని విడుదల చేస్తే అప్పుడు తన బ్యానర్ లో మరో మూవీ చేస్తానని అంటాడు. థియేట్రికల్ రిలీజ్ చేయడమే కాదు, 'స్టార్ బాయ్' అనే ట్యాగ్ కూడా వేస్తానని రానా చెబుతాడు. అలా అయితే హీరోయిన్లతో కలిసి మూవీ ప్రమోషన్స్ చేయడానికి కూడా రెడీ అని సిద్ధూ బదులిస్తాడు. రెండు ఓటీటీలలో స్ట్రీమింగ్ చేయడం ఇల్లీగల్ అని, పాత టైటిల్ అసలు తమకు గుర్తే లేదంటూ సరదాగా సాగిన ఈ వీడియో ఆకట్టుకుంటోంది. యూత్ ఆడియన్స్ టార్గెట్ గా, పేరు మార్చుకొని మరీ వస్తోన్న 'కృష్ణ అండ్ హిజ్ లీలా' సినిమాకి ఎలాంటి ఆదరణ లభిస్తుందో చూడాలి.

# గోవాలో టాలీవుడ్ నిర్మాత ఆత్మహత్య..



టాలీవుడ్ నిర్మాత కృష్ణ ప్రసాద్ గోవాలో ఆత్మ హత్య చేసుకున్న ఘటన అందరినీ కదిలిస్తోంది. డ్రగ్స్ కేసు లోనూ ఇతగాడు ఇది వరకు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఇతను గోవాలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మీద సుప్రిత స్పందించింది. చనిపోయిన వ్యక్తిని తల్చుకుని కన్నీరు మున్నీరు అవుతోంది. ఈమేరకు సుప్రిత వేసిన పోస్ట్ అందరినీ కదిలిస్తోంది.

టాలీవుడ్ నిర్మాత కృష్ణ ప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నారనే వార్త ఒక్కసారిగా వైరల్ అవుతోంది. గోవాలో నిర్మాత కృష్ణ ప్రసాద్ సూసైడ్ చేసుకున్నాడని మీడియాలోనూ వార్తలు వస్తున్నాయి. ఇది వరకు డ్రగ్స్ కేసులోనూ అరెస్ట్ అయ్యాడని అంటున్నారు. ఇక కృష్ణ ప్రసాద్ గురించి ఇతర వివరాలు ఎవ్వరికీ అంతగా తెలియడం లేదు. అసలు ఇంతకీ ఇతను ఏ సినిమాలు చేశాడు? ఇంత వరకు తీసిన సినిమాలేవైనా బయటకు వచ్చాయా? అన్నది కూడా తెలియడం లేదు. కానీ తాజాగా సుప్రిత ఈ వ్యక్తి గురించి వేసిన పోస్ట్ మాత్రం అందరినీ కదిలిస్తోంది.

సొసైటీ ఫెయిల్డ్ హియర్ అంటూ బ్రోకెన్ హార్ట్ ఎమోజీని పెట్టి పోస్ట్ వేసింది. జీవితాంతం నిన్ను మిస్ అవుతూనే ఉంటాం అన్నా.. నా బాధలు ఎవరికి చెప్పుకోవాలి.. నీ బాధలు వినడానికి నేను లేకుండా చేశావ్ కదా అన్నా.. ఈ సోదరి నీకు ఎల్లప్పుడూ అండగానే ఉంటుందన్నా.. ప్లీజ్ త్వరగా తిరిగి రా అన్నా.. మిస్ యూ కేపీ అన్నా.. నువ్వు ఎక్కడున్నా టైగరే అంటావు గా.. నీ ఆత్మకు శాంతి కలగాలి అన్నా.. అంటూ సుప్రిత వేసిన పోస్ట్ అందరినీ కదిలిస్తోంది. మరి ఈ కృష్ణ ప్రసాద్‌కి సుప్రితకి ఎక్కడ ఎలా పరిచయం ఏర్పడిందని తెలియడం లేదు. ఇక సురేఖా వాణి సైతం ఈ వార్త మీద స్పందిస్తుందో చూడాలి. కృష్ణ ప్రసాద్ డ్రగ్స్ కేసులోనూ అరెస్ట్ అవ్వడం అందరికీ తెలిసిందే. ఇక అప్పులు, ఇతర ఆర్థిక సమస్యలు, ఈ డ్రగ్స్ కేసులతో డిప్రెషన్‌లోకి వెళ్లి ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉంటారని అంతా అనుకుంటున్నారు.

సుప్రిత ప్రస్తుతం సిల్వర్ స్క్రీన్ మీదకు వచ్చేందుకు రెడీ అవుతోంది. అమర్ దీప్‌తో కలిసి సుప్రిత ఓ మూవీని చేస్తోంది. అది కంప్లీట్ కాక ముందే మరో ప్రాజెక్టుని కూడా రెడీగా పెట్టినట్టుగా సమాచారం. వరుసగా చిత్రాలు చేస్తూ సుప్రిత ఇక సిల్వర్ స్క్రీన్ మీద సత్తా చాటాలని గట్టిగానే ఫిక్స్ అయిందనిపిస్తోంది.

# నా తప్పే.. క్షమించండి...



టాలీవుడ్ లో కలర్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ తో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కృష్ణ వంశీ. గతంలో 'గులాబీ' 'నిన్నే పెళ్లాడతా', 'సింధూరం', 'అంతఃపురం', 'మురారి', 'ఖడ్గం', 'చందమామ' లాంటి మెమరబుల్ మూవీస్ తీశారు. గత కొన్నేళ్లుగా ఆశించిన విజయాలు అందుకోలేకపోతున్నారు. ఇక తాజాగా ట్విట్టర్ ఎక్స్ లో చిట్ చాట్ నిర్వహించిన వంశీ.. ఫ్యాన్స్ అడిగే ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. భక్తి సినిమాలో హీరోయిన్ ని గ్లామర్ రోల్ లో చూపించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు.

తెలుగు ప్రేక్షకులకు క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. కుటుంబ కథా చిత్రాలతో టాలీవుడ్ లో తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. ఈ క్రమంలో ఎన్నో ఘన విజయాలు సాధించారు. అయితే గత కొన్నేళ్లుగా ఆయన తెరకెక్కించిన సినిమాలేవీ బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆడలేదు. వైవిధ్యమైన కథలు, విభిన్నమైన జోనర్స్ ట్రై చేస్తున్నా వర్కౌట్ అవ్వడం లేదు. దీంతో కాస్త గ్యాప్ తీసుకున్న దర్శకుడు.. సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు అభిమానులతో టచ్ లో ఉంటున్నారు. తాజాగా ట్విట్టర్ లో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలు ఇచ్చారు.

కృష్ణవంశీ నుంచి సినిమా వచ్చి దాదాపు రెండేళ్లు దాటిపోవడంతో, ఆయన త్వరలోనే మంచి చిత్రంతో రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కంప్లీట్ హర్రర్ జోనర్ లో ఓ మూవీ చేస్తే చూడాలని ఉందంటూ ఓ అభిమాని కామెంట్ పెట్టారు. దీనికి దర్శకుడు స్పందిస్తూ.. "నాకు కూడా హారర్ ఫిలిం చేయాలని చాలా ఇంట్రెస్ట్ ఉంది. చేద్దాం. వేరే లెవల్ లో ట్రై చేద్దాం. కొంచం టైం పడుతుంది" అని అన్నారు. అలాగే ఓ రాబరీ సినిమా కూడా చేయాలని మరో ఫ్యాన్ కోరగా.. "తప్పుని గొప్పగా కీర్తించకూడదు. అలాంటి సినిమాలు నేను చేయలేను.. చేయను కూడా. సినిమా అనేది ప్రజల మనస్సులలో తప్పుడు ఆలోచనలను రేకెత్తించకూడదు అని నేను భావిస్తున్నాను" అని బదులిచ్చారు.

'శ్రీ ఆంజనేయం' లాంటి భక్తి సినిమాలో హీరోయిన్ ఛార్మీని ఎందుకు అలా చూపించారు? అని మరో నెటిజన్ ప్రశ్నించగా.. అది తన తప్పేనని కృష్ణ వంశీ సమాధానమిచ్చారు. "తప్పేనండీ... క్షమించండి.. తీరని సమయాలు తీరని చర్యలు తీరని పనులు" అని రాసుకొచ్చారు. నితిన్, ఛార్మీ కౌర్ జంటగా కృష్ణవంశీ తెరకెక్కించిన చిత్రం 'శ్రీ ఆంజనేయం'. రెండు దశాబ్దాల క్రితం వచ్చిన ఈ ఫాంటసీ మూవీ ఫ్లాప్ అయింది. ముఖ్యంగా ఇందులో ఛార్మీ పాత్రను తీర్చిదిద్దిన విధానంపై అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. ఒక భక్తి సినిమాలో 'పూలగుమగుమ' లాంటి పాట పెట్టడం ఏంటని, దీంట్లో హీరోయిన్ గ్లామర్ డోస్ శృతిమించిందని దర్శకుడిని ట్రోల్ చేసారు. అయితే అలా చూపించడం తన తప్పేనని ఇన్నేళ్లకు అంగీకరించారు.

రామ్ గోపాల్ వర్మ శిష్యుడైన కృష్ణ వంశీ.. 1995లో 'గులాబీ' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. 'నిన్నే పెళ్లాడతా', 'సింధూరం', 'అంతఃపురం', 'సముద్రం', 'మురారి', 'ఖడ్గం', 'డేంజర్', 'రాఖీ', 'చందమామ', 'మహాత్మా' వంటి ఎన్నో మంచి సినిమాలకు ప్రేక్షకులకు అందించారు. అయితే 2011 తర్వాత వచ్చిన 'మొగుడు', 'పైసా', 'గోవిందుడు అందరివాడేలే', 'నక్షత్రం' లాంటి చిత్రాలు డిజాస్టర్లుగా మారాయి. ఆరేళ్ళ విరామం తర్వాత తీసిన 'రంగమార్తాండ' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది కానీ, కమర్షియల్ గా సక్సెస్ సాధించలేదు. ప్రస్తుతం ఎనిమిది తొమ్మిది కథలు రాస్తున్నాని, అవన్నీ ప్రాసెస్ లో ఉన్నాయని దర్శకుడు చెబుతున్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.